## నేనేమీ ట్రావెల్ ఏజెంట్‌ను కాదు

**ఢిల్లీ,ట్రైనెట్ న్యూస్:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనపై వస్తున్న వార్తలపై కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ ఆసక్తికరంగా స్పందించారు. రాహుల్ పర్యటన గురించి మీడియా ప్రశ్నించగా, “నేనేమీ ట్రావెల్ ఏజెంట్‌ను కాదు” అంటూ ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం.బుధవారం తిరువనంతపురంలో శశిథరూర్ విలేకరులతో మాట్లాడుతూ “నేను ట్రావెల్ ఏజెంట్‌ను కాదు. ఆ ప్రశ్న నన్ను అడగటంలో అర్థం లేదు. నేను ఢిల్లీ వదిలి ఇక్కడికి ఎందుకు వచ్చాను? ప్రతి వ్యక్తికి కొన్ని బాధ్యతలు ఉంటాయి. కాబట్టి, నేను ఆ విషయంపై వ్యాఖ్యానించలేను” అని స్పష్టం చేశారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ఢిల్లీలో విపక్షాలు ఆందోళనలు చేస్తున్న సమయంలో రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లడంపై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది.


# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:76 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | గురువారం, అక్టోబర్ 22, 2026 | పేజీలు:12 | వెల:10రూ/-


## వాయు కాలుష్యం ఎఫెక్ట్..

**మళ్లీ ఆంక్షల చట్రంలోకి ఢిల్లీ**



**ఢిల్లీ,హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మళ్లీ పడగ విప్పుతోంది. స్థానికంగా వాయు నాణ్యత సూచీ దిగజారడంతో ‘సెంట్రల్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్’ ఈ సీజన్‌లో తొలిసారి ఆంక్షలు విధించింది. ఢిల్లీ – ఎన్‌సీఆర్ పరిధిలో ‘గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్-1 నిబంధనలను తక్షణమే అమల్లోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు సీఏక్యూఎం ఛైర్‌పర్సన్ రాజేశ్ వర్మ అధ్యక్షతన ఢిల్లీ ఉన్నతాధికారులు, పలు ప్రభుత్వ ఏజెన్సీలతో సమక్షా సమావేశం జరిగింది. నగరంలో వాయు కాలుష్య సమస్యలను సమీక్షించడంతో

మిగతాది 2లో



మిగతాది 2లో

## సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి, కళలు, చారిత్రక వారసత్వానికి ప్రతీక

**హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:** కర్ణాటక రాష్ట్రంలో అత్యంత వైభవంగా నిర్వహించే మైసూరు దసరా ఉత్సవాల్లో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు పాల్గొన్నారు. మైసూరు దసరా ఉత్సవాల్లో అత్యంత ముఖ్యమైన ఘట్టం జంబూ సవారిలో అందంగా అలంకరించిన ఏనుగుపై బంగారు అంబారీలో కొలువుదీరిన

## బలపరీక్ష రేపు పెట్టినా.. 275మంది ఎమ్మెల్యేలు మావైపే..

**సీఎం సువేందు**

**కోల్‌కతా,హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ అసెంబ్లీలో బలపరీక్ష నిర్వహిస్తే మొత్తం 294 మందిలో 275మంది ఎమ్మెల్యేల మద్దతు భాజపాకే లభిస్తుందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ టికెట్‌పై గెలుపొందిన 64 మంది ఎమ్మెల్యేల మద్దతూ భాజపాకేనని వ్యాఖ్యానించారు. సోషల్ మీడియా లేదా టీవీ చర్చా కార్యక్రమాల వల్ల భాజపా గెలవలేదన్న ఆయన.. భవానీపుర్‌లో తాను మాజీ సీఎం మమతా బెనర్జీని ఓడించానన్నారు. ప్రజలతో



ఎన్నికైన తమది ఓ సనాతన ప్రభుత్వమని తెలిపారు. ఇటీవల దుర్గ పూజ మండపం వద్ద జరిగిన తొక్కిసలాటలో బాధిత కుటుంబాలను పరామర్శించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

## జగన్ సొంత జిల్లా కడపలో ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ

**సొంత జిల్లాలో టీడీపీ ఖాతాలోకి ఏకగ్రీవంగా 6 మున్సిపాలిటీలు**

**వైసీపీ అధినేత జగన్ సొంత జిల్లా కడపలో ఆ పార్టీకి ఎదురుదెబ్బ**

**రాయచోటి, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు వంటి కీలక స్థానాలు టీడీపీ వశం**

**నామినేషన్లను అడ్డుకున్నారంటూ వైసీపీ ఆరోపణలు**



**ఢిల్లీ,హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:** రాష్ట్ర రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. వైసీపీ అధినేత జగన్ సొంత జిల్లా కడపలో ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఉమ్మడి కడప జిల్లాలోని కీలక మున్సిపాలిటీలను టీడీపీ నేతృత్వంలోని కూటమి ఏకగ్రీవంగా

మిగతాది 2లో

# శాంతిభద్రతల్లో ఏపీ ఆదర్శంగా నిలవాలి

**శాంతిభద్రతల పరిరక్షణలో ఏపీ దేశానికే ఆదర్శం కావాలని పిలుపు**

**రాజకీయ ముసుగులో నేరాలు, రౌడీయిజంపై ఉక్కుపాదం మోపాలని ఆదేశం**

**భద్రత ఉంటేనే పెట్టుబడులు వస్తాయి, అభివృద్ధి సాధ్యమని స్పష్టీకరణ**

**సైబర్ నేరాలపై అప్రమత్తత, టెక్నాలజీ వినియోగం పెంచాలని పోలీసులకు సూచన**



**అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ**

మిగతాది 2లో

## సమ్మిట్‌పై విస్తృత ప్రచారం చేయాలి: సీఎస్



**హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:** ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై సీఎస్ సంజయ్ జాజు అధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమ్మిట్‌పై విస్తృత ప్రచారం చేయాలని, సమ్మిట్‌లో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించా లని అధికారులను ఆదేశించారు.“రాష్ట్ర చారిత్రక, సాంస్కృ తిక వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేయాలి. అతిథులకు కళారూపాలతో ఘన స్వాగతం పలకాలి. ముగింపు వేడుకల్లో ప్రత్యేక కల్చరల్ కార్నివాల్ నిర్వహించాలి. సమ్మిట్‌పై ప్రచారంలో భాగంగా దేశంలోని ప్రముఖ విమానాశ్రయాలు, హోటళ్ల వద్ద హోర్డింగులు పెట్టాలి. సమ్మిట్ ప్రాధాన్యతపై సెలబ్రిటీలతో షార్ట్‌ఫిల్మ్‌లు తయారు చేయాలి”అని సీఎస్ దిశానిర్దేశం చేశారు. ‘ఇన్వెస్ట్ తెలంగాణ’ థీమ్‌తో ఈ ఏడాది డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ 2.0ని నిర్వహించనున్న విషయం తెలిసిందే.

## డంప్‌యార్డుపై పోరు..

**ఈ నెల 27 నుంచి ఎంపీ ఈటల పాదయాత్ర**



**హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:** జవహర్ నగర్ డంప్‌యార్డును జనావాసాలకు దూరంగా తరలించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. డంప్ యార్డు నుంచి వెలువడుతున్న మీథేన్ గ్యాస్‌తో పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 23న జవహర్ నగర్ బాధితులతో సమావేశం, 25న పర్యావరణవేత్తలు, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 27 నుంచి డంప్ యార్డుకు వ్యతిరేకంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు వెల్లడించారు. చెత్త నిర్వహణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని ఎంపీ డిమాండ్ చేశారు.



# 2028 నాటికి పోలీసు శాఖలో అన్ని ఖాళీలు భర్తీ

**శాంతియుతమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన తెలంగాణను నిర్మించుకుందాం**

**సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:** విడతలవారిగా నియామకాలు చేపడుతూ 2028 నాటికి పోలీసు శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేసి సిబ్బంది కొరత అన్నది లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ప్రకటించారు. పోలీసు అమరుల త్యాగాలను గౌరవిస్తూ, వారి ఆశయాలను కొనసాగిస్తూ శాంతియుతమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన తెలంగాణను నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, ఆహారం కల్తీ వంటి మారుతున్న నేర స్వభావాలు, సవాళ్లను ఎదుర్కోవడంలో పోలీసు శాఖను బలోపేతం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.పోలీసు అమరవీరుల స్మారక దినం సందర్భంగా హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరులకు నివాళులర్పించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ,

మిగతాది 2లో

## వైకాపా పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ

**సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు**



**ఢిల్లీ,హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:** ఏపీలోని మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల దాఖలుకు గడువు పొడిగించాలన్న వైకాపా పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 19 చోట్ల తమను నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకున్నారని ఆ పార్టీ తన పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం.. నామినేషన్ల గడువు మొత్తంగా వాయిదాకు, పొడిగింపునకు నిరాకరించింది. నామినేషన్ల దాఖలును అడ్డుకున్నారని ఫిర్యాదు చేసిన చోటే పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఎస్‌ఈసీని ఆదేశించింది.నామినేషన్లపై ఇప్పటికే ఫిర్యాదులు అందిన చోటే ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నామినేషన్లకు అవకాశం కల్పిస్తే జిల్లా కలెక్టర్ వద్ద కూడా దాఖలుకు పరిశీలించాలని, దీనిపై గురువారంలోపు నిర్ణయం తీసుకోవాలని ఎస్‌ఈసీకి సూచించింది. మరోవైపు అభ్యర్థుల తుది జాబితా ప్రకటన గడువును ఈనెల 25 వరకు సుప్రీంకోర్టు పొడిగించింది.

మిగతాది 2లో

## బీసీ వ్యక్తి సీఎం కావడానికి డెడ్‌లైన్ ఏమీ లేదు: మహేశ్ గౌడ్

**రేవంత్ రెడ్డి పాలన 2039 వరకు కొనసాగుతుందని విశ్వాసం**

**కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణకు బీసీ సీఎం సాధ్యమని వ్యాఖ్య**

**మహేశ్ కుమార్ గౌడ్**



**హైదరాబాద్,ట్రైనెట్ న్యూస్:** తెలంగాణకు బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడానికి ఎలాంటి గడువులు లేవని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

మిగతాది 2లో

## జగన్ సొంత జిల్లా కడపలో ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ

మొదటి పేజీ తరువాయి

పరిణామాల ప్రకారం... ప్రొద్దుటూరు, బద్వేల్, జమ్మలమడుగు, రాయచోటి, రాజంపేట, కమలాపురం మున్సిపల్ ఛైర్మన్ పీఠాలను టీడీపీ ఏకగ్రీవంగా దక్కించుకుంది. ముఖ్యంగా రాయచోటిలోని మొత్తం 44 వార్డులను కూటమి పార్టీలు ఏకగ్రీవంగా గెలుచుకోవడం విశేషం. మిత్రపక్షమైన బీజేపీకి ఎర్రగుంట్ల మున్సిపాలిటీని కేటాయించి కూటమి ఐక్యతను చాటుకుంది. అంతేకాకుండా, జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల మున్సిపాలిటీపై కూడా టీడీపీ ప్రత్యేకంగా దృష్టి సారించింది.
అయితే, ఈ ఏకగ్రీవాలపై వైసీపీ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. అధికార కూటమి అక్రమాలు, దౌర్జన్యాలతో తమ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకుందని, కొన్నిచోట్ల నామినేషన్ పత్రాలను అక్రమంగా తిరస్కరించారని ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. దాడులు, బెదిరింపులతో తమను ఎన్నికల నుంచి తప్పించలేరని ఆయన వ్యాఖ్యానించారు. మరోవైపు, ప్రజలు సరికొత్త రాజకీయ మార్పును కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని వినూత్న పరిణామాలు చూస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## బీసీ వ్యక్తి సీఎం కావడానికి డెడ్‌లైన్ ఏమీ లేదు: మహేశ్ గౌడ్

మొదటి పేజీ తరువాయి

భవిష్యత్తులో ఏదో ఒక రోజు కాంగ్రెస్ పార్టీ ద్వారానే బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన, సంక్షేమ పథకాల అమలు అద్భుతంగా ఉందని మహేశ్ గౌడ్ ప్రశంసించారు. ఈ పనితీరుతో కాంగ్రెస్ ప్రభుత్వం 2034 వరకే కాదని, 2039 వరకు కూడా అధికారంలో ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తల్లో భరోసా నింపేందుకే రేవంత్ రెడ్డి 2034 వరకు తానే సీఎంగా ఉంటానని చెప్పారని, అందులో తప్పేమీ లేదని అన్నారు.

# శాంతిభద్రతల్లో ఏపీ ఆదర్శంగా నిలవాలి

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ శాంతిభద్రతల పరిరక్షణలో దేశానికే ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజకీయ ముసుగులో అరాచకాలు, రౌడీయిజం చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేయాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నేరస్తులకు పోలీసు యూనిఫాం చూస్తే భయం కలగాలని, అదే సమయంలో బాధితులకు పూర్తి భరోసా లభించాలని ఆయన ఆకాంక్షించారు. మంగళగిరిలోని 6వ ఏపీఎస్పీ బెటాలియన్‌లో నేడు నిర్వహించిన 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమర పోలీసులకు ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ఖాకీ అంటే బాధ్యత, పోలీసు అంటే భరోసా. ప్రమాదం జరిగినా, నేరం జరిగినా ప్రజలకు మొదటగా గుర్తొచ్చేది పోలీసులే. ప్రజలు పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడానికి పోలీసులు తమ కుటుంబ సంతోషాలను త్యాగం చేస్తున్నారు" అని అన్నారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్, వీఐపీల పర్యటనలు ప్రశాంతంగా ముగియడం వెనుక పోలీసుల నిరంతర శ్రమ అభినందనీయమని కొనియాడారు. 1959లో లడఖ్‌లో చైనా సైనికులతో పోరాడుతూ పది మంది పోలీసులు ప్రాణాలర్పించారని, వారి త్యాగాలకు గుర్తుగా ఏటా ఈ దినాన్ని జరుపుకుంటున్నామని గుర్తుచేశారు.

### శాంతిభద్రతలతోనే అభివృద్ధి, పెట్టుబడులు

రాష్ట్రంలో శాంతిభద్రతలు, అభివృద్ధి, ప్రజల సంతోషం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని చంద్రబాబు విశ్లేషించారు. "భద్రత, భరోసా ఉన్న చోటకే పరిశ్రమలు, పెట్టుబడులు వస్తాయి. తద్వారానే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అందుకే తాను అధికారంలో ఉన్న ప్రతిసారీ శాంతిభద్రతలకే అత్యంత ప్రాధాన్యత ఇస్తాను" అని పునరుద్ఘాటించారు. గతంలో ఫ్యాక్షన్‌ను నియంత్రించడం, నక్సలిజాన్ని ఎదుర్కోవడం, మత ఘర్షణలను అరికట్టడంలో ఏపీ పోలీసులు చూపిన ధైర్యసాహసాలు అసాధారణమైనవని ప్రశంసించారు. ఇటీవల దేశ భద్రతకు సంబంధించిన కుట్రలను ఛేదించిన కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

### ఆధునిక నేరాలకు టెక్నాలజీతో చెక్

మారుతున్న కాలానికి అనుగుణంగా నేరాల స్వరూపం కూడా మారుతోందని, పోలీసు శాఖ దర్యాప్తు పద్ధతుల్లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సీఎం సూచించారు. "ఒకే ఒక్క ఫోన్ కాల్, ఒక లింక్‌తో కష్టపడి సంపాదించుకున్న సొమ్మును సైబర్ నేరగాళ్లు కొల్లగొడుతున్నారు. చదువుకున్నవారు సైతం మోసపోతున్నారు. ఇలాంటి నేరాలు జరగకుండా నివారించడమే ఉత్తమ పోలీసింగ్" అని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా అనలిటిక్స్, డ్రోన్ టెక్నాలజీ వంటి వాటిని పూర్తిస్థాయిలో వినియోగించి దర్యాప్తు సామర్థ్యాన్ని పెంచుకోవాలని కోరారు. గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణలో 'ఈగల్' బృందం చేస్తున్న కృషిని అభినందించారు. మహిళలపై నేరాలకు పాల్పడాలంటేనే భయపడే వాతావరణం కల్పించాలని ఆదేశించారు.

### అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం

పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. పోలీసుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# 2028 నాటికి పోలీసు శాఖలో అన్ని ఖాళీలు

మొదటి పేజీ తరువాయి





శాంతి భద్రతల ప్రాధాన్యత, పోలీసుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. "పోలీసు అమరవీరుల సంస్మరణ దినం ఎంతో భావోద్వేగమైన రోజు. సమాజం కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమరులకు నివాళులు. శాంతిభద్రతల పరిరక్షణలో వారి త్యాగాలను మరువలేనివి. అమరుల కుటుంబాలు ఒంటరి కాదు. వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది" అని అన్నారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది విధి నిర్వహణలో 154 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేస్తూ, "వారి త్యాగాలను ఎప్పటికీ మరిచిపోలేం. వారందరికీ హృదయపూర్వక నివాళులు. కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని" అన్నారు. "ప్రాణ త్యాగం చేసిన వారి కుటుంబాల బాధలను పూర్తిగా తీర్చలేకపోవచ్చు. కానీ వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. పిల్లల చదువు, భద్రత విషయంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుంది. మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకుంటుంది" అని చెప్పారు. "రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే పెట్టుబడులు ఒక్కటే సరిపోవు. రోడ్లు భవనాలు నిర్మిస్తే అభివృద్ధి కాదు. ప్రజలు నిర్భయంగా జీవించినప్పుడే ఆ రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. పరిశ్రమలు రావాలన్నా, పెట్టుబడులు పెరగాలన్నా, ఐటీ, పర్యాటకం అభివృద్ధి చెందాలంటే.. శాంతిభద్రతల పరిరక్షణ ఎంతో ముఖ్యం. అందుకే ప్రజా ప్రభుత్వం పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది .పోలీసు శాఖను బలోపేతం చేయడానికి 2025 అక్టోబర్ నాటికే దాదాపు 16 వేల మంది కానిస్టేబుళ్లు ఎస్ఐలను నియమించాం. సిబ్బంది కొరతను తగ్గించడానికి కొత్త నియామకాలు చేపడుతున్నాం. 2026లో పోలీస్ శాఖలో మరో 5 వేల ఉద్యోగాల భర్తీకి అనుమతించాం. విడతలవారిగా భర్తీ చేసుకుంటూ 2028 లోగా పోలీస్ శాఖలో అన్ని భర్తీ చేసి పోలీసు శాఖలో సిబ్బంది కొరత అన్నది లేకుండా చేస్తాం. ఉమ్మడి రాష్ట్రంలో సైతం ఎన్నడూలేని విధంగా 112 మంది డీఎస్పీలను నియమించాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా ట్రాన్స్‌జెండర్స్‌ను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించి వారి ఆత్మగౌరవాన్ని పెంచాం. విధి నిర్వహణలో వీరమరణం పొందిన కానిస్టేబుళ్లకు గతంలో రూ. 40 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఉంటే దాన్ని ఏకంగా రూ. 1 కోటికి పెంచాం. హెడ్-కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలకు గతంలో రూ. 45 లక్షలుగా ఉన్న పరిహారాన్ని రూ. 1 కోటికి పెంచాం. ఎస్ఐలకు రూ. 45 లక్షలు, ఇన్‌స్పెక్టర్లకు రూ. 50 లక్షలు ఉంటే దీనిని రూ. 1.25 కోట్లకు పెంచాం. డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారులకు రూ. 50 లక్షలు ఉంటే రూ. 1.50 కోట్లు పెంచాం. ఎస్పీ, ఐపీఎస్ అధికారులకు 1 కోటి రూపాయలు పరిహారం ఉంటే దానిని రూ. 2 కోట్లకు పెంచడం జరిగింది. ఇది కేవలం ఆర్థిక సహాయం కాదు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే గౌరవం. మరింత ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు వారి త్యాగాలను గుర్తించడం, వారి కుటుంబాలకు అండగా నిలవడం ప్రభుత్వ తొలి ప్రాధాన్యత. అమరుల కుటుంబాల్లో అర్హులైన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతో పాటు, ఇంటి స్థలం ఉచిత విద్య, వైద్య సహాయం అందిస్తున్నాం. వైద్య విద్యలో ప్రత్యేక సీట్లను అమలు చేస్తున్నాం. భద్రత సంక్షేమ నిధి నుంచి రూ 16 లక్షలు, సంక్షేమ నిధి నుంచి మరో రూ. 8 లక్షల అందించాలని నిర్ణయించాం. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన హోంగార్డుల కుటుంబాలకు రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నాం. ఈ ఎక్స్‌గ్రేషియాను రూ. 10 లక్షలకు పెంచాలని డీజీపీని ఆదేశిస్తున్నా. హోంగార్డుల వైద్య పరీక్షలకు ప్రాధాన్యత ఇవ్వాలి. హోదా ఏదైనా ప్రతి ఒక్కరి కష్టాన్ని ప్రభుత్వం గుర్తిస్తుంది. పోలీసు శాఖలో హోంగార్డు స్థాయి నుంచి డీజీపీ స్థాయి వరకు వారి పిల్లలు చదువుకోవడానికి రంగారెడ్డి జిల్లా మంచిరేవుల ప్రాంతంలో 44 ఎకరాల్లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించాం" అని ముఖ్యమంత్రి గారు వివరించారు.

## సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి, కళలు, చారిత్రక వారసత్వానికి ప్రతీక



మొదటి పేజీ తరువాయి

చాముండేశ్వరి అమ్మవారి ఉత్సవమూర్తిని ముఖ్యమంత్రి గారు దర్శించుకున్నారు. కన్నడ సంస్కృతిని ప్రతిబింబించే జానపద కళాకారులు, సంగీత బృందాలు, నృత్య బృందాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఈ ఊరేగింపులో పాల్గొన్నాయి. కర్నాటక నాడ హబ్బ (రాష్ట్ర పండుగ) ఉత్సవాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి, కళలు, చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తాయి. కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ ఐఖ శివకుమార్ గారి ఆహ్వానం మేరకు ముఖ్యమంత్రి గారు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. కేరళం ముఖ్యమంత్రి శ్రీ సతీషన్ గారితో పాటు ఎంతోమంది దేశ, విదేశాలకు చెందిన ప్రముఖులతో కలిసి ఉత్సవాలను వీక్షించారు. మైసూరు రాజభవనం వద్ద నిర్వహించిన ఈ దసరా వేడుకల్లో పాల్గొనడానికి ముందు ముఖ్యమంత్రి గారు మైసూరు ప్రజల ఆరాధ్య దైవమైన చాముండేశ్వరి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వైకాపా పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ

మొదటి పేజీ తరువాయి

కోర్టుల్లో కేసులు వేయడం తప్పు.. ఎక్కడా ఫిర్యాదులు చేయలేదని ఎస్ఈసీ తెలిపింది. తమ ఆదేశాలపై తీసుకున్న చర్యలపై ఈనెల 27న నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వైకాపా నేతలు తీవ్ర హింసకు పాల్పడ్డారు: ఎస్ఈసీ తరపు న్యాయవాదులువిచారణ సందర్భంగా వైకాపా ఎంపీలు, నేతలు పలుచోట్ల వ్యవహరించిన తీరును రాష్ట్ర ఎన్నికల సంఘం తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నామినేషన్ కేంద్రంలో ఎంపీ మిథున్‌రెడ్డి, ఆయన అనుచరులు చేసిన అరాచకాలను వివరించారు. నామినేషన్ కేంద్రంలో ఉన్న వారిని కారుతో ఢీ కొట్టించిన అంశాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈనెల 15, 16వ తేదీల్లో దురుద్దేశంతో తీవ్ర హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారని.. రాజకీయ కుట్రకు తెరలేపారని ఎస్ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా తెలిపారు. వైకాపా అరాచకంతో భద్రత మధ్య ప్రజలను తరలించాల్సి వచ్చిందన్నారు. పంజాబ్‌లోని పఠాన్‌కోట్ ప్రాంతం నుంచి మారణాయుధాలతో దుండగులను వైకాపా దిగుమతి చేసుకుందని.. వారిని పోలీసులు అరెస్ట్ చేశారని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పంజాబ్ నుంచి వచ్చిన అంతర్రాష్ట్ర ముఠాల దగ్గర ఆయుధాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో ప్రభుత్వం ఎక్కడా రాజీ పడలేదని ప్రభుత్వం తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు.

### బలపరీక్ష రేపు పెట్టినా.. 275మంది ఎమ్మెల్యేలు మావైపే..

మొదటి పేజీ తరువాయి

చెందిన టీఎంసీ తన గుర్తింపును, సంఖ్యా బలాన్ని.. చివరకు జెండాను సైతం కోల్పోయే పరిస్థితికి చేరుకుంటుందన్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా 208 స్థానాలు గెలుచుకొని బెంగాల్‌లో అపూర్వ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత టీఎంసీలో చీలికలు రావడం, ఆ పార్టీ చీఫ్ మమతా బెనర్జీపై ఒక వర్గం తిరుగుబాటు చేయడమే కాకుండా పార్టీ పేరు, గుర్తు సైతం తమదేనంటూ క్లెయిమ్ చేసుకోవడం వంటి పరిణామాల బెంగాల్ రాజకీయాల్లో పెను సంచలనం రేపాయి.

## వాయు కాలుష్యం ఎఫెక్ట్..

మొదటి పేజీ తరువాయి

పాటు రాబోయే రోజుల్లో కాలుష్య నివారణ చర్యల్ని బలోపేతం చేయడంపై చర్చించారు. దిల్లీలో ఈ నెల 20న వాయు నాణ్యత సూచీ 179గా (మధ్యస్థ కేటగిరీ) నమోదు కాగా.. బుధవారం మధ్యాహ్నం 2గంటలకు 244 (పూర్ కేటగిరీ)కి ఒక్కసారిగా పెరిగిందని సీఏక్యూఎం ఓ ప్రకటనలో పేర్కొంది. రాబోయే రోజుల్లో వాయు నాణ్యత సూచీ 'పూర్' కేటగిరీలోనే ఉంటుందని భారత వాతావరణ శాఖ, ఇతర సంస్థలు అంచనా వేసినట్లు తెలిపింది. వాయు నాణ్యత మరింతగా క్షీణించకుండా నిరోధించేందుకు జీఆర్‌ఏపీ-1 నిబంధనలను వెంటనే అమలు చేయాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని నిర్ణయించింది.

# కూలీ పెరగలేదు.. ఖర్చు పెరిగింది

- **తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో సెప్టెంబర్‌లో 7.21 శాతానికి రిటైల్ ద్రవ్యోల్బణం**
- **దేశ సగటు గ్రామీణ ద్రవ్యోల్బణం 6.08 శాతంకన్నా ఎక్కువగా నమోదు**
- **ఉల్లి, టమాటా ధరలకు రెక్కలు.. నెల రోజుల్లోనే రెట్టింపు**
- **కూలీ రేట్లు పెరగక, వర్షాల్లేక పడిపోతున్న గ్రామీణుల కొనుగోలు శక్తి**

**ఢిల్లీ,ట్రైనెట్ న్యూస్:** పండుగల సమయంలో తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ కుటుంబాలపై ధరల భారం రోజురోజుకూ పెరుగుతోంది. ఒకవైపు కూరగాయలు, నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతుంటే మరోవైపు కూలీ రేట్లు ఆ స్థాయిలో పెరగకపోవడం, వర్షాభావంతో పంటలు దెబ్బతినడం పల్లె ప్రజల కొనుగోలు శక్తిని దెబ్బతీస్తున్నాయి. కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ (ఎంవోఎస్‌పీఐ) తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం సెపట?టంబర్‌లో తెలంగాణలో రిటైల్ ద్రవ్యోల్బణం 6.64 శాతానికి చేరింది. ఆగస్టులో ఇది 6.27 శాతంగా ఉంది. ఈ ఏడాదిలో రాష్ట్రంలో ఇదే అత్యధికం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం 7.21 శాతంగా నమోదవగా పట్టణ ప్రాంతాల్లో 6.21 శాతంగా ఉంది. దేశవ్యాప్తంగా గ్రామీణ ద్రవ్యోల్బణం 6.08 శాతంగా ఉంటే రాష్ట్రంలోని పల్లెల్లో అంతకంటే ఒక శాతానికిపైగా ఎక్కువగా ఉండటం గమనార్హం. దేశవ్యాప్తంగా సెపట?టంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 5.54 శాతానికి చేరింది. ఇది 23 నెలల గరిష్ట స్థాయి. ఆహార ద్రవ్యోల్బణం ఆగస్టులో 5.97 శాతం ఉండగా సెపట?టంబర్‌లో 7.74 శాతానికి ఎగబాకింది. గ్రామీణ ప్రాంతాల్లో ఆహార ద్రవ్యోల్బణం 8.06 శాతానికి చేరింది. దేశవ్యాప్తంగా ఉల్లి ధరలు గతేడాదితో పోలిస్తే 108 శాతం పెరిగాయి. పట్టణ కుటుంబాలతో పోలిస్తే గ్రామీణ కుటుంబాలు తమ ఆదాయంలో ఎక్కువ భాగాన్ని ఆహారానికే ఖర్చు చేస్తాయి. దీంతో ఆహార ధరల పెరుగుదల ప్రభావం పల్లెలపైనే ఎక్కువగా పడుతోంది.

### కూలీ పెరగలేదు.. ఖర్చు పెరిగింది

ధరలు పెరుగుతున్న స్థాయిలో గ్రామీణ కూలీల వేతనాలు పెరగడం లేదు. కేంద్ర కార్మిక బ్యూరో గణాంకాల ప్రకారం ఏప్రిల్--జూన్ మధ్య పురుషుల కూలీ రేట్లు 16 శాతానికి పైగా, మహిళల కూలీ 21 శాతం మేర పెరగగా, జూలై-ఆగస్టులో ఆ వృద్ధి పురుషులకు 3 శాతానికి, మహిళలకు 4 శాతం లోపునకు పడిపోయింది. ద్రవ్యోల్బణాన్ని లెక్కలోకి తీసుకుంటే వ్యవసాయ కూలీల వాస్తవ వేతనాలు ఆగస్టులో 1.9 శాతం, వ్యవసాయేతర కూలీల వాస్తవ వేతనాలు 2.1 శాతం తగ్గాయి. అంటే కూలీకి వచ్చే డబ్బుతో గతేడాది కొన్నన్ని సరుకులు కూడా ఇప్పుడు కొనలేని పరిస్థితి. ఉపాధి హామీ పథకం స్థానంలో వచ్చిన కొత్త పథకం వీబీజీ రామ్‌జీ కింద రాష్ట్రంలో రోజువారీ కూలీని జూలై 1 నుంచి రూ. 308గా కేంద్రం నిర్ణయించింది. అయితే కొత్త పథకం అమలులో ప్రారంభ ఇబ్బందుల కారణంగా పనిదినాలు గతంతో పోలిస్తే తగ్గాయన్న విమర్శలు వస్తున్నాయి. వ్యవసాయ పనులు లేని సీజన్‌లో ఉపాధి పనులే ఆధారమైన కూలీ కుటుంబాలపై ఇది మరింత భారం మోపుతోంది.

### కరువుతో రైతుల చేతిలో డబ్బేది?



గ్రామీణ కొనుగోలు శక్తికి మూలమైన వ్యవసాయ ఆదాయాన్ని కరువు దెబ్బతీస్తోంది. రాష్ట్రంలోని 621 మండలాలకుగాను 315 మండలాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికే కేంద్రానికి నివేదించారు. రాష్ట్రంలో 17 శాతం లోటు వర్షపాతం నమోదవగా ఆదిలాబాద్ జిల్లాలో లోటు 35 శాతానికి చేరింది. జిల్లాలోని 20 మండలాల్లో ఒక్కటి మినహా అన్నింటిలోనూ 24 నుంచి 45 శాతం లోటు నమోదైంది. పత్తి, సోయాబీన్, కంది పంటలు ఎండిపోతుండటంతో పెట్టుబడుల కోసం బ్యాంకులు, ప్రైవేటు వ్యాపారుల వద్ద తెచ్చిన అప్పులు తీర్చలేక ఆ జిల్లాలోనే ఈ నెలలో ఐదుగురు రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. దిగుబడులు తగ్గితే రైతుల చేతికి వచ్చే డబ్బు తగ్గి ఆ ప్రభావం గ్రామాల్లోని దుకాణాలు, వాహన షోరూంల వరకు విస్తరిస్తుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. దసరా, దీపావళి పండుగలు, ఖరీఫ్ పంట చేతికి రావడంతో సమీప భవిష్యత్తులో గ్రామీణ డిమాండ్‌కు కొంత ఊతం లభించవచ్చని.. అయితే పండుగల సందడి ముగిశాక అసలు పరిస్థితి బయటపడుతుందని అంటున్నారు. రాష్ట్రంలో ఉల్లి, టమాటా ధరలు సామాన్యుడికి కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. నెల క్రితం కిలో రూ. 30 ఉన్న ఉల్లి ధర బహిరంగ మార్కెట్‌లో ఇప్పుడు రూ. 55 నుంచి రూ. 70 వరకు పలుకుతోంది. రైతుబజార్లలో కిలో రూ. 40 నుంచి రూ. 50కి విక్రయిస్తున్నారు. మలక్‌పేట హోల్‌సేల్ మార్కెట్‌లో ఆదివారం క్వింటాల్ ఉల్లి కనిష్టంగా రూ. 3,600, గరిష్టంగా రూ. 4,600 పలికింది.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

గురువారం , అక్టోబర్,22, 2026

www.trinetnews.com

# స్వచ్ఛతలో డేర్--ఐసీఏఆర్ ముందడుగు

**-దాదాపు 4 వేల పరిశుభ్రత కార్యక్రమాలు**
**-సుమారు 1.3 లక్షల చదరపు అడుగుల స్థలం వినియోగంలోకి**



**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**
స్వచ్ఛత ప్రత్యేక ప్రచారం--6.0లో భాగంగా వ్యవసాయ పరిశోధన, విద్యా విభాగం (డేర్), భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా దాదాపు నాలుగు వేల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ చర్యల ద్వారా సుమారు 1.3 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని ఖాళీ చేసి, వినియోగానికి అందుబాటులోకి తీసుకొచ్చారు. అక్టోబర్ 2 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక ప్రచారంలో ఐసీఏఆర్‌తోపాటు దాని పరిధిలోని 114 సంస్థలు, ప్రాంతీయ కేంద్రాలు, వ్యవసాయ సాంకేతిక అనువర్తన పరిశోధనా సంస్థలు, కృషి విజ్ఞాన కేంద్రాలు పాల్గొంటున్నాయి. కార్యాలయాల పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, సుస్థిర పద్ధతుల ప్రోత్సాహానికి ప్రాధాన్యం ఇస్తున్నాయి.
గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2న దేశవ్యాప్తంగా సంస్థ కార్యాలయాల్లో పరిశుభ్రత కార్యక్రమాలతో ప్రచారాన్ని ప్రారంభించారు. న్యూఢిల్లీలోని పూసా జాతీయ వ్యవసాయ విజ్ఞాన సముదాయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీఏఆర్ ప్రధాన కార్యాలయ అధికారులు పాల్గొన్నారు. మహాత్మాగాంధీకి పుష్పాంజలి ఘటించారు. పరిశుభ్రమైన పని ప్రదేశాలను తీర్చిదిద్దడం, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, నిరంతర పరిశుభ్రతను అలవాటుగా మార్చడం లక్ష్యంగా ఈ ప్రచారం కొనసాగుతోంది.

# ఆర్‌ఎస్‌ఎస్‌పై రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు.



**న్యూ ఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్)పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ అనేది కేవలం పురుషులతో కూడిన రాజ్యాంగ వ్యతిరేక సంస్థ అని ఆరోపించారు. మహిళలను పురుషుల ఆస్తిగా భావిస్తుందని విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు స్పందించారు. రాహుల్ గాంధీకి సరైన అవగాహన లేదని, ఆయన వ్యాఖ్యలు పిల్లచేష్టలను తలపిస్తున్నాయని విమర్శించారు. అర్ ఎస్ఎస్‌ను విమర్శిస్తూ రాహుల్ గాంధీ మంగళవారం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'ఆర్‌ఎస్‌ఎస్ అనేది మహిళలను పురుషుల ఆస్తిగా భావిస్తుంది. పూర్తిగా పురుషులతో కూడిన రాజ్యాంగ వ్యతిరేక సంస్థ. నేను శివ శక్తిని నమ్ముతాను. అందుకే ఆర్‌ఎస్‌ఎస్‌తో పోరాడటం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. మరో విషయం ఏమిటంటే, ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన చాలా మంది మహిళలు నా పక్షాన ఉన్నారు' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# సైన్యానికి అధునాతన రాడార్లు.. రూ.770 కోట్ల ఒప్పందం
## యుద్ధ విమానాలు, సూక్ష్మ డ్రోన్ల గుర్తింపునకు మెరుగైన వ్యవస్థ



**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**
భారత సైన్యం కోసం మెరుగుపరిచిన తక్కువ ఎత్తు లక్ష్యాలను గుర్తించే తేలికపాటి రాడార్లను (ఎల్ఎల్ఎల్ఆర్--ఐ) కొనుగోలు చేసేందుకు రక్షణ మంత్రిత్వ శాఖ సుమారు రూ.770 కోట్ల ఒప్పందం కుదుర్చుకుంది. రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ సమక్షంలో బుధవారం న్యూఢిల్లీలో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్)తో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి.
ఈ రాడార్ వ్యవస్థ యుద్ధ విమానాల పరిమాణంలోని లక్ష్యాలతోపాటు మినీ, మైక్రో డ్రోన్లను గుర్తించి, వాటి కదలికలను అనుసరించగలదు. గగనతల లక్ష్యాలకు ప్రాధాన్యక్రమం కేటాయించే అదనపు సామర్థ్యం కూడా కలిగి ఉంది. తద్వారా మానవరహిత వైమానిక వ్యవస్థల నుంచి ఎదురయ్యే ముప్పును సమర్థంగా ఎదుర్కొనేందుకు సైన్యానికి తోడ్పడనుంది.
'వికసిత్ భారత్--2047' లక్ష్యాలకు అనుగుణంగా చేపట్టిన ఈ కొనుగోలు గగనతల రక్షణ వ్యవస్థల దేశీయాకరణలో కీలక ముందడుగుగా నిలవనుంది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలతోపాటు దేశీయ రక్షణ తయారీ రంగానికి ప్రోత్సాహం అందించనుంది. స్వావలంబనతో, అంతర్జాతీయంగా పోటీపడగల బలమైన రక్షణ పరిశ్రమ నిర్మాణానికి దోహదపడనుంది.

# ఈ--వ్యర్థాల క్రమబద్ధ విక్రయంతో ఆదాయం
## లస్వచ్ఛత ప్రత్యేక ప్రచారం 6.0లో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్



**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**
నిరుపయోగంగాఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలను క్రమబద్ధంగా విక్రయించడం ద్వారా కార్యాలయాల్లో పరిశుభ్రతతోపాటు ఆదాయం సమకూరుతుందని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. స్వచ్ఛత ప్రత్యేక ప్రచారం 6.0లో భాగంగా బుధవారం సిబ్బంది, శిక్షణ విభాగం (డీఓపీటీ)లో నిర్వహించిన ఈ--వ్యర్థాల తొలగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.
గాంధీ జయంతి నుంచి పటేల్ జయంతి వరకు నిర్వహిస్తున్న ఈ నెలరోజుల కార్యక్రమం పరిశుభ్రత పద్ధతులను మరింత బలోపేతం చేసేందుకు ఉద్దేశించిందని మంత్రి తెలిపారు. ఏడాది పొడవునా స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గత ప్రచారాల అనుభవాలతో నిరుపయోగ వస్తువుల్లో మిగిలి ఉన్న విలువను గుర్తించి, ఆదాయం పొందే విధానాలను మెరుగుపరుస్తున్నట్లు వివరించారు.
ప్రస్తుత ప్రచారంలో తొలి 15--17 రోజుల్లోనే తుక్కు విక్రయాల ద్వారా సుమారు రూ.490 కోట్ల ఆదాయం లభించిందని జితేంద్ర సింగ్ వెల్లడించారు. అక్టోబర్ 31 నాటికి ఈ మొత్తం రెండింతలకు మించి పెరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. నిరుపయోగ పరికరాల విక్రయానికి ప్రభుత్వ ఈ--మార్కెట్‌ప్లేస్ (జెమ్) పోర్టల్‌ను వినియోగిస్తున్నట్లు తెలిపారు.
డీఓపీటీలో ఐటీ పరికరాలు, విద్యుత్--ఎలక్ట్రానిక్ వస్తువులు, ఫర్నిచర్ విక్రయానికి సెప్టెంబర్ 30న జెమ్ పోర్టల్‌లో మూడు వేలం నోటీసులు జారీ చేశారు. వీటిలో 152 డెస్క్‌టాప్‌లు, 35 ప్రింటర్లు, ఎనిమిది స్కానర్లు, మూడు ఫొటోకాపీ యంత్రాలు, 59 యూపీఎస్‌లు, కీబోర్డులు, మౌస్‌లు సహా 217 ఇతర వస్తువులు ఉన్నాయి. అలాగే 52 ఎయిర్ కండిషనర్లు, నాలుగు టెలివిజన్లు, ఐదు రిఫ్రిజిరేటర్లు, 17 వాటర్ డిస్పెన్సర్లు, వివిధ ఫర్నిచర్ వస్తువులను వేలానికి ఉంచారు. మూడు విభాగాలకు కలిపి సిఫార్సు చేసిన కనీస వేలం ధర సుమారు రూ.9 లక్షలు.
కంప్యూటర్‌లో ఒక విడిభాగం పనిచేయనంత మాత్రాన మొత్తం సెట్‌ను నిరుపయోగంగా పరిగణించే పద్ధతిపై మంత్రి దృష్టి సారించారు. మిగిలిన పరికరాల విలువను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో డీఓపీటీ కార్యదర్శి రచనా షా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ముంబైలో రేపటి నుంచి 'ఇండియా కెమ్--2026'

**ప్రారంభించనున్న కేంద్ర మంత్రి జేపీ నడ్డా**
**భాగస్వామ్య దేశంగా జపాన్.. 100కు పైగా దేశాల నుంచి ప్రతినిధులు**




**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**
రసాయన, పెట్రోరసాయన రంగాల్లో భారత పారిశ్రామిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటేలా 14వ 'ఇండియా కెమ్--2026' సదస్సు, అంతర్జాతీయ ప్రదర్శన ముంబైలో జరగనుంది. అక్టోబర్ 22 నుంచి 24 వరకు నెస్కోలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్‌లో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని కేంద్ర రసాయనాలు, ఎరువులు, ఆరోగ్య--కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి జేపీ నడ్డా గురువారం ప్రారంభించనున్నారు. కేంద్ర సహాయ మంత్రి అనుప్రియ పటేల్ హాజరుకానున్నారు.
కేంద్ర రసాయనాలు, పెట్రోరసాయనాల విభాగం, భారత వాణిజ్య--పరిశ్రమల సమాఖ్య (ఫిక్కీ) సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. 'అడ్వాంటేజ్ భారత్: అభివృద్ధి చెందుతున్న ప్రపంచ రసాయన పరిశ్రమల కేంద్రం' ఇతివృత్తంతో జరిగే సదస్సులో విధాన నిర్ణేతలు, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులు పాల్గొననున్నారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా ముఖ్యమంత్రులతోపాటు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలఉన్నతాధికారులు హాజరుకానున్నారు.
ఈ ఏడాది జపాన్ భాగస్వామ్య దేశంగా వ్యవహరించనుంది. అమెరికా, కెనడా, బ్రిటన్, యూరోపియన్ యూనియన్ దేశాలు, వియత్నాం, కొరియా, ఆసియాన్ దేశాలు సహా 100కు పైగా దేశాల నుంచి భాగస్వామ్యం ఉంటుందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. దేశవిదేశాలకు చెందిన 200కు పైగా ప్రదర్శనదారులు, 8 వేల మందికి పైగా వ్యాపార సందర్శకులు పాల్గొనే అవకాశం ఉంది. గ్లోబల్ సీఈవోల ఫోరంలో 50 మందికి పైగా ప్రముఖ సంస్థల సారథులు పాల్గొననున్నారు. రసాయన ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో ఆరో స్థానంలో, ఆసియాలో నాలుగో స్థానంలో ఉంది. దేశ రసాయన పరిశ్రమ విలువ 2030 నాటికి 300 బిలియన్ అమెరికన్ డాలర్లకు, 2040 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. పెరుగుతున్న దేశీయ డిమాండ్, ఎగుమతి అవకాశాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రభుత్వ ప్రోత్సాహక చర్యలు ఈ రంగం విస్తరణకు దోహదపడుతున్నాయి.
ప్రదర్శనలో ప్రత్యేక రసాయనాలు, వ్యవసాయ రసాయనాలు, ఎరువులు, ఔషధ తయారీ ముడిపదార్థాలు, రంగులు, నీటి శుద్ధి రసాయనాలు, పర్యావరణహిత ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. పెట్రోరసాయన విభాగంలో పాలిమర్లు, ఇంజనీరింగ్ ప్లాస్టిక్స్, సింథటిక్ ఫైబర్లు, పునర్వినియోగ ఉత్పత్తులు, వాహన--విమానయాన--ఎలక్ట్రానిక్స్ రంగాలకు ఉపయోగపడే అధునాతన పదార్థాలు అందుబాటులో ఉండనున్నాయి. ఆటోమేషన్, రోబోటిక్స్, కృత్రిమ మేధ ఆధారిత పరిష్కారాలు, కాలుష్య నియంత్రణ వ్యవస్థలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.
ఆంధ్రప్రదేశ్, గుజరాత్, ఒడిశా, తమిళనాడు, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర రాష్ట్రాలు తమ పారిశ్రామిక సామర్థ్యాలు, పెట్టుబడి అవకాశాలను వివరించనున్నాయి. పెట్రోలియం, రసాయనాలు, పెట్రోరసాయనాల పెట్టుబడి ప్రాంతాలు, కెమికల్ పార్కుల్లో పెట్టుబడులకు ఈ వేదిక ప్రాధాన్యం ఇవ్వనుంది.
సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, సంయుక్త వ్యాపారాలు, పరిశోధన--తయారీ ఒప్పందాలు, హరిత సాంకేతికత, రీసైక్లింగ్, అంకుర సంస్థల అభివృద్ధికి సదస్సు అవకాశాలు కల్పించనుంది. గత 2024 ఎడిషన్‌లో 72 దేశాలు పాల్గొనగా, ఈసారి అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించి, ప్రపంచ రసాయన పరిశ్రమలో భారత్ స్థానాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# 2029 నాటికి మాదకద్రవ్య రహిత భారత్ లక్ష్యం

**పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో అమిత్ షా**
**'మాదకద్రవ్యాలపై పోరాటం' సందేశంతో దేశవ్యాప్త బైక్ ర్యాలీ ప్రారంభం**





**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**
దేశాన్ని 2029 డిసెంబర్ 31 నాటికి మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి విముక్తం చేయడమే లక్ష్యంగా సమష్టిగా పోరాడాలని కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రూపొందించిన 'నషా ముక్త్ భారత్' కార్యాచరణను క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు దేశవ్యాప్తంగా పోలీసు బలగాలు అంకితభావంతో పనిచేయాలని కోరారు.
పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం న్యూఢిల్లీలోని జాతీయ పోలీసు స్మారకంలో విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన సిబ్బందికి ఆయన నివాళులర్పించారు. అనంతరం 'మాదకద్రవ్యాలపై పోరాటం' సందేశంతో నిర్వహిస్తున్న దేశవ్యాప్త మోటార్‌సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.
స్వాతంత్ర్యం అనంతరం ప్రపంచంలో భారత్ గౌరవప్రదమైన స్థానానికి చేరుకోవడానికి భద్రతా సిబ్బంది త్యాగాలు, అంకితభావమే పునాదిగా నిలిచాయని అమిత్ షా పేర్కొన్నారు. దేశ అంతర్గత భద్రతకు పోలీసులు తొలి, తుది రక్షణశ్రేణిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎన్నికలు, పండుగలు, నిరసనలు, సరిహద్దు భద్రత వంటి ప్రతి సందర్భంలోనూ అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తున్న కేంద్ర సాయుధ పోలీసు బలగాల సేవలను కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో పోలీసు సేవ అత్యంత సవాళ్లతో కూడుకున్నదని తెలిపారు. ప్రజలు కుటుంబాలతో పండుగలు జరుపుకుంటున్న సమయంలోనూ పోలీసులు విధుల్లో ఉండి శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రక్షణకు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో, ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో కేంద్ర సాయుధ పోలీసు బలగాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఇటీవల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ఒక్క ప్రాణనష్టం కూడా లేకుండా పూర్తికావడంలో భద్రతా బలగాలు విశేష కృషి చేశాయని చెప్పారు.
భారత పోలీసు వ్యవస్థకు 2026 అత్యంత ప్రాధాన్యమైన సంవత్సరమని, మార్చి 31 నాటికి దేశం నక్సలిజం నుంచి విముక్తి సాధించిందని అమిత్ షా పేర్కొన్నారు. నక్సలిజం కారణంగా 1981 నుంచి 2026 మార్చి వరకు 3,600 మందికి పైగా భద్రతా సిబ్బంది, దాదాపు 13,700 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అభివృద్ధి బాటలో ముందుకు సాగుతున్న ప్రాంతాల పురోగతికి అమరవీరుల త్యాగాలే పునాదని అన్నారు. సీఆర్‌పీఎఫ్, కోబ్రా బెటాలియన్, ఛత్తీస్‌గఢ్ పోలీసుల ధైర్యసాహసాలను ప్రశంసించారు.
దశాబ్దాలుగా అంతర్గత భద్రతకు సవాళ్లుగా నిలిచిన కశ్మీర్, ఈశాన్య ప్రాంతం, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పుడు శాంతి నెలకొని, అభివృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడిందని చెప్పారు. అయితే దేశం ఎదుట ఇంకా సవాళ్లు ఉన్నాయని, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును దెబ్బతీయడంతోపాటు ఆర్థిక వ్యవస్థపై భారం మోపుతున్నాయని, దేశ వ్యతిరేక కార్యకలాపాలకు నిధులు సమకూర్చే మార్గంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.
1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా సైనికుల దాడిని ప్రతిఘటిస్తూ పది మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. వారి స్మరణార్థం ఏటా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని మోదీ 2018లో ప్రారంభించిన జాతీయ పోలీసు స్మారకం, విధుల్లో ప్రాణాలర్పించిన 36,852 మంది పోలీసుల సేవలకు నివాళులర్పించే పవిత్ర ప్రదేశంగా నిలిచిందని పేర్కొన్నారు.
బైక్ ర్యాలీలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, ఇతర కేంద్ర పోలీసు సంస్థలకు చెందిన సుమారు 90 మంది రైడర్లు పాల్గొంటున్నారు. మాదకద్రవ్యాల వ్యతిరేక సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ గుజరాత్‌లోని ఏక్తా నగర్‌కు చేరుకుని 'ఏక్తా పరేడ్--2026'లో పాల్గొననున్నారు. కార్యక్రమంలో ఎంపీలు కృష్ణప్రసాద్ తెన్నేటి, రాజీవ్ కుమార్, కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్, ఐబీ డైరెక్టర్ మహేశ్ దీక్షిత్, ఐటీబీపీ డైరెక్టర్ జనరల్ శత్రుజీత్ కపూర్ తదితరులు పాల్గొన్నారు.

# గనుల పునర్వినియోగానికి 'సువికల్ప్' బాట

**సీసీఓ సాధనానికి స్కోచ్ గోల్డ్ అవార్డు--2026**
**పర్యావరణ పునరుద్ధరణ, స్థానిక ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యం**




**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**
మూతపడిన బొగ్గు గనులను ఉత్పాదక ఆస్తులుగా మార్చేందుకు కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ (సీసీఓ) అభివృద్ధి చేసిన 'సువికల్ప్' సాధనానికి జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. సమాచార ఆధారిత నిర్ణయాలతో నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరిచే విభాగంలో ఈ సాధనం సెప్టెంబర్ 26న స్కోచ్ గోల్డ్ అవార్డు--2026 అందుకుంది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని సీసీఓ శాస్త్రీయ పద్ధతుల్లో గనుల మూసివేత, తవ్వకాల అనంతరం భూముల సుస్థిర పునర్వినియోగానికి చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా సొంతంగా రూపొందించిన 'సువికల్ప్' ద్వారా ఆయా గనులకు అనువైన పునర్వినియోగ ప్రాజెక్టులను ఎంపిక చేసుకునే అవకాశం కల్పిస్తోంది. సాంకేతిక, పర్యావరణ, సామాజిక, ఆర్థిక ప్రమాణాల ఆధారంగా ప్రాజెక్టులను విశ్లేషించి, వాటికి ప్రాధాన్య క్రమాన్ని నిర్ధారిస్తుంది. ప్రాజెక్టు ఎంపిక అనంతరం దాని అమలుకు 'ప్రిజమ్' నమూనా మార్గదర్శకత్వం అందిస్తుంది. ప్రాజెక్టు ఆలోచనలు, అమలు విధానాలు, విజయవంతమైన ఉదాహరణలు, నమూనా సమగ్ర ప్రాజెక్టు నివేదికలు, టెండర్ పత్రాలతోపాటు సంబంధిత రంగాల్లో పనిచేస్తున్న సంస్థల సమాచారాన్ని అందుబాటులో ఉంచుతుంది.
గనుల మూసివేత, పునర్వినియోగంపై అవగాహన పెంచేందుకు సీసీఓ 'సువికల్ప్ సంవాద్' పేరిట జాతీయ వెబినార్ సిరీస్‌ను కూడా నిర్వహించింది. మొత్తం 12 అంశాలపై జరిగిన ఈ సదస్సుల్లో బొగ్గు సంస్థలు, ప్రభుత్వ అధికారులు, సాంకేతిక నిపుణులు, విద్యాసంస్థలు, ఇతర భాగస్వాములు పాల్గొన్నారు. స్థానిక ప్రజల భాగస్వామ్యం, పర్యాటక అభివృద్ధి, జీవనోపాధి అవకాశాలు, నిధుల సమీకరణ, ప్రాజెక్టు నిర్వహణ విభాగాల ఏర్పాటు, నిరుపయోగంగా ఉన్న గని ఖాళీ ప్రదేశాల వినూత్న వినియోగం తదితర అంశాలపై చర్చించారు. గనుల పరివర్తనకు సంబంధించిన జాతీయ, అంతర్జాతీయ అనుభవాలను పంచుకున్నారు.
గనుల మూసివేతను కేవలం నిబంధనల అమలుకే పరిమితం చేయకుండా పర్యావరణ పునరుద్ధరణ, ఉపాధి కల్పన, స్థానిక సమాజ అభివృద్ధి, ప్రత్యామ్నాయ ఆర్థిక కార్యకలాపాల విస్తరణకు అనుసంధానించేందుకు ఈ కార్యక్రమాలు తోడ్పడుతున్నాయి. మూతపడిన బొగ్గు గనులను ఉపయోగకరమైన ఆస్తులుగా తీర్చిదిద్ది, ఆయా ప్రాంతాల్లో సుస్థిర అభివృద్ధిని సాధించాలన్న బొగ్గు మంత్రిత్వ శాఖ లక్ష్యానికి ఇవి దోహదపడుతున్నాయి.

# రాష్ట్రానికి ఏదోఒకరోజు బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి అవుతారు

## టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**

తెలంగాణ రాష్ట్రానికి ఏదోఒకరోజు బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి అవుతారని, బీసీ సీఎం విషయంలో మాకు ఎలాంటి తొందర కానీ డెడ్లైన్లు లేవని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన చూస్తుంటే 2034 వరకే కాదు 2039 వరకు కూడా మేమే అధికారంలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్లో ఈ రాష్ట్రానికి ఖచ్చితంగా ముఖ్యమంత్రిగా బీసీ వ్యక్తి అవుతారని, ఇది కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని తీరువల్ల వచ్చే ఎన్నికల్లో మేమే గెలుస్తామని అప్పుడు ఆయనే ముఖ్యమంత్రి అవుతారన్నారన్నారు. వచ్చే టర్మ్ లో రేవంత్ రెడ్డి సీఎం అయినా మాకు ఎలాంటి తొందర లేదని భవిష్యత్లో బీసీ వ్యక్తి సీఎం అవుతారన్నారు. తాజాగా ఓ యూటూబ్ చానల్ కు ఇచ్చిన ఇంటర్వూలో మాట్లాడిన



ఆయన పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుంతో ఎవరూ చెప్పలేరన్నారు. బీసీ నినాదం రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు. 2034 వరకునేనే ముఖ్యమంత్రిగా ఉంటానని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల వెనుక కార్యకర్తలకుభరోసాఇవ్వడానికేనన్నారు. ఇందులో తప్పేమి లేదన్నారు. బీసీ ముఖ్యమంత్రి అనేది బీఆర్ఎస్ సాధ్యం అవుతుందా అని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వస్తే బీసీలను సీఎం చేస్తామంటున్న బీజేపీ కనీసం రాష్ట్ర అధ్యక్షుడిని పదవిని కూడా బీసీకి ఇవ్వలేని దుస్థితి ఉందన్నారు. బీసీ నేత బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటే ఆ పదవిని, గతంలో బండారు దత్తాత్రేయ సీటును కిషన్ రెడ్డి లాక్కున్నారన్నారు. తాము ఇచ్చినకార్పొరేషన్పదవులుఅత్యధికులు ఎస్సీ, ఎస్టీ, బీసీలే ఉన్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బడుగు, బలహీన వర్గాలకే ఎక్కువ అవకాశం ఇచ్చామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీ కమిట్ మెంట్తో ఉందన్నారు. కొండా సురేఖ అంశంపై స్పందిస్తూ కొండా సురేఖ కూతురుకొండాసుస్మితతొందరపడ్డారని అన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియాలో జబ్బలు చరుచుకుంటే సరిపోదని క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పరిపాలనను, వారి పోలీసు రాజ్యాన్ని ప్రజలు చూశారు. మరోసారి వారికి అవకాశం ఇచ్చే అవకాశం లేదన్నారు. ఈ రాష్ట్రంలో బీజేపీ మొక్క మొలకెత్తదన్నారు. రేవంత్ రెడ్డికి తనకు మధ్య కెమిస్ట్రీ కుదిరిందన్నారు. తన విషయంలో జరుగుతున్న దుష్ప్రచారం పట్టించుకోని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటేలా గ్లోబల్ సమ్మిట్లో కళా ప్రదర్శనలు

## డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026

**సమ్మిట్ ప్రారంభోత్సవం, కల్చరల్ కార్నివాల్, ప్రచార కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలి**

**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**

తెలంగాణ గొప్ప సాంస్కృతిక, కళా వారసత్వాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పేలా డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026 సందర్భంగా జానపద, శాస్త్రీయ సంగీత, నృత్య కార్యక్రమాలతో పాటు వివిధ సాంస్కృతిక కళారూపాల ప్రదర్శనలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026 నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై బుధవారం సంబంధిత ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మిట్ నిర్వహణ, అతిథులకు స్వాగతం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రచార వ్యూహాలు తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ప్రతినిధులు హాజరుకానున్న ఈ సమ్మిట్ ద్వారా తెలంగాణ పెట్టుబడుల అవకాశాలతో పాటు రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేయాలని సీఎస్ సూచించారు. సమ్మిట్ ప్రారంభోత్సవం సందర్భంగా అతిథులకు ఘన స్వాగతం పలికేలా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సంప్రదాయ కళారూపాలతో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలన్నారు. సమ్మిట్లో భాగంగా డిసెంబర్ 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న రక్షా ఎక్స్పో చివరి రోజైన డిసెంబర్ 9న ఏర్పాటు చేయనున్న ఎయిర్ షోను వీక్షించేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున, ఆ రోజున తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక కల్చరల్ కార్నివాల్ నిర్వహించాలని ఆదేశించారు.

**సమ్మిట్కు విస్తృత ప్రచారం కల్పించాలి**

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్కు కర్టెన్ రైజర్



కార్యక్రమాలను ఈ నెల 24న హైదరాబాద్లో, 29న న్యూఢిల్లీలో ఘనంగా నిర్వహించాలని సీఎస్ సూచించారు. సమ్మిట్, రక్షా ఎక్స్పోలకు సంబంధించిన సమాచారాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లోని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో ఆకర్షణీయమైన హోర్డింగులు ఏర్పాటు చేయాలన్నారు.

న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్తో పాటు ఇతర ప్రముఖ ప్రాంతాల్లోనూ ప్రచార హోర్డింగులు ఏర్పాటు చేయాలని, హైదరాబాద్లో శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే మార్గంతో పాటు నగరంలోని ప్రధాన రహదారులు, ప్రముఖ ప్రాంతాలు, స్టార్ హోటళ్ల వద్ద వెంటనే హోర్డింగులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ స్థాయి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియా వేదికల ద్వారా సమ్మిట్కు విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. సినీ ప్రముఖులు, ఇతర సెలబ్రిటీల భాగస్వామ్యంతో ప్రత్యేక షార్ట్ ఫిల్మ్లు రూపొందించి, సమ్మిట్ ప్రాధాన్యతను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్, కార్యదర్శులు హరిచందన, శశాంక, ముకుంద్ రెడ్డి, అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ సీపీఆర్ఓ మల్సూర్, డిజిటల్ విభాగం డైరెక్టర్ కర్రీ శ్రీరామ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పదోన్నతులు, కారుణ్య నియామకాలపై కేంద్ర మంత్రితో చర్చ

## ఉద్యోగుల సమస్యలను నివేదించిన ఏఎఫ్హెచ్క్యూ సంఘం ప్రతినిధులు



**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**

సాయుధ దళాల ప్రధాన కార్యాలయం (ఏఎఫ్హెచ్క్యూ) ఉద్యోగుల పదోన్నతులు, నియామకాలు, కారుణ్య నియామకాలకు సంబంధించిన సమస్యలను ఉద్యోగుల సంఘం ప్రతినిధులు కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం జరిగిన సమావేశంలో వారి సమస్యలను విన్న మంత్రి, సంబంధిత అధికారుల ద్వారా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో సిబ్బంది, శిక్షణ విభాగం (డీఓపీటీ) సకాలంలో పదోన్నతులు చేపడుతుండటాన్ని ప్రతినిధులు అభినందించారు. తమ సమస్యలను తెలియజేసేందుకు స్వల్ప వ్యవధిలో కోరినా సమావేశానికి అవకాశం కల్పిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) పవన్ కుమార్, ఏఎఫ్హెచ్క్యూ సంఘం ప్రధాన కార్యదర్శి పంకజ్ యాదవ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యంగా సెక్షన్ ఆఫీసర్ కేడర్లో ఖాళీలు, పదోన్నతి అవకాశాలపై చర్చించింది. 2018--2024 మధ్య యూపీఎస్సీ ద్వారా భర్తీకి ప్రతిపాదించిన ఖాళీలతో పోలిస్తే విధుల్లో చేరిన అభ్యర్థులు చాలా తక్కువగా ఉన్నారని వివరించింది.

వాస్తవ నియామకాల తీరు, భర్తీ కాకుండా మిగిలిన ఖాళీలను పరిగణనలోకి తీసుకొని ప్రస్తుత నియామక కోటాను హేతుబద్ధీకరించే సాధ్యాసాధ్యాలను సంబంధిత అధికారులతో పరిశీలించాలని మంత్రి సూచించారు.

మరణించిన ఉద్యోగుల అర్హులైన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల్లో జాప్యం, ప్రస్తుతం అమలులో ఉన్న ఐదు శాతం కోటా, అర్హత నిర్ధారణ ప్రమాణాలపైనా ప్రతినిధులు సమస్యలను వివరించారు. ప్రతిపాదిత మార్పులపై పరిపాలనా, చట్టపరమైన అంశాలతోపాటు నిర్దేశిత అర్హతలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. అయితే నియామక కోటా లేదా కారుణ్య నియామక నిబంధనల మార్పుపై ఈ సమావేశంలో తుది నిర్ణయం ప్రకటించలేదు.

# ఎల్నినో ప్రభావంతో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు

## ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టాలి.. తాగునీటికి తొలి ప్రాధాన్యం: మంత్రి సీతక్క

**ములుగు, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**

ఎల్నినో ప్రభావంతో ఎండల తీవ్రత పెరిగి, వర్షాలు తగ్గే పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో రాష్ట్రంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టడంతో పాటు తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ నీటి సంరక్షణ, తాగునీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని రామప్ప చెరువు, డీఫ్లోరైడేషన్ ప్రాజెక్టును మంత్రి సీతక్క పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి నిల్వలు, తాగునీటి సరఫరా పరిస్థితి, భవిష్యత్తులో నీటి అవసరాలను తీర్చేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.

**రామప్ప నుంచి నీటి సరఫరాకు చర్యలు**

రామప్ప చెరువులో ప్రస్తుతం 29 అడుగుల మేర నీటి నిల్వలు ఉన్నాయని మంత్రి తెలిపారు. గోదావరి నుంచి నీటిని పంపింగ్ చేసి చెరువులు, పరిసర ప్రాంతాలకు నీటి సరఫరాను మెరుగుపరిచే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. నీటి నిల్వలు పెంచుకునేందుకు వీలుగా, ఏటా పాటించే విరామాన్ని దృష్టిలో ఉంచుకుని మరో రెండు రోజుల్లో నీటిని విడుదల చేసేలా సంబంధిత అధికారులను కోరినట్లు చెప్పారు. రామప్ప చెరువు నుంచి నీటిని డీఫ్లోరైడేషన్ ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేసి ములుగు, వెంకటాపురం, గోవిందరావుపేట, మల్లంపల్లి పరిసర ప్రాంతాలతో పాటు భూపాలపల్లి జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. నీటి సరఫరా వ్యవస్థలు, చెరువులపై ఆధారపడిన గ్రామాలు, భూగర్భజలాల పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.



**ప్రకృతి వైపరీత్యాలపై రాజకీయాలు తగవు**

అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి పరిణామాలను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాదని మంత్రి సీతక్క అన్నారు. ఇలాంటి పరిస్థితులను రాజకీయ ప్రయోజనాలకోసంఉపయోగించుకుంటూప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని పేర్కొన్నారు. పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో ఉష్ణోగ్రతల మార్పులు వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతున్నాయని వివరించారు. ప్రకృతి విపత్తులు, వాతావరణ మార్పుల వల్ల ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు రాజకీయ విమర్శల కంటే సమష్టి కార్యాచరణ అవసరమని స్పష్టం చేశారు. ప్రజలకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**ఉపాధి హామీతో నీటి సంరక్షణకు ప్రాధాన్యం**

వర్షపు నీటిని నిల్వ చేసేందుకు ఇంకుడు గుంతలు, ఊటకుంటలు, నీటి కుంటలు, చెక్డ్యామ్ల నిర్మాణం, చెరువుల పునరుద్ధరణ, బోర్ల రీచార్జ్ వంటి పనులకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని సీతక్క తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం కింద నీటి సంరక్షణ పనులను విస్తృతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.

గ్రామాల్లో కూలీల సంఖ్యను పెంచి, ఉపాధి హామీ పథకం ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచులు, గ్రామస్థులకు పిలుపునిచ్చారు. వర్షాలు కురిసినప్పుడు నీటిని వృథాగా వెళ్లనివ్వకుండా నిల్వ చేసుకునే నిర్మాణాలను ఇప్పటి నుంచే చేపడితే భవిష్యత్తులో





నీటి ఎద్దడి తీవ్రతను తగ్గించవచ్చని అన్నారు.

**తాగునీటి సరఫరాకు తొలి ప్రాధాన్యం**

సాగునీటి అవసరాలతో పాటు ప్రజలకు తాగునీరు అందించడమే అత్యంత ముఖ్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. నీటి వనరులు పరిమితంగా ఉన్న పరిస్థితుల్లో ప్రతి చుక్కను జాగ్రత్తగా వినియోగించుకోవాలని, నీటిని వృథా చేయకుండా ప్రజలంతా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. రామప్ప--లక్నవరం కాలువ వంటి ప్రతిపాదిత ప్రాజెక్టులతో పాటు ఇతర ప్రత్యామ్నాయ నీటి వనరులను అభివృద్ధి చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎల్నినో ప్రభావంతో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తామని వెల్లడించారు. నీటి సంరక్షణ ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే నీటి భద్రత సాధ్యమవుతుందని పేర్కొంటూ ఈ ప్రయత్నాలకు అందరూ సహకరించాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు.

# శాంతిభద్రతలే అభివృద్ధికి పునాది.. పోలీసింగ్లో టెక్నాలజీకి పెద్దపీట: సీఎం చంద్రబాబు







**అమరావతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**

శాంతిభద్రతలు, అభివృద్ధి, ఉపాధి, ప్రజల సుఖసంతోషాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. భద్రతపై నమ్మకం ఉన్నచోటే పెట్టుబడులు వస్తాయని, పరిశ్రమలు ఏర్పాటవుతాయని, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా అమరావతిలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసుల సేవలను కొనియాడారు.

**పోలీసు వృత్తి ఎంతో గొప్పది**

మాతృభూమి రక్షణ, ప్రజల భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన వారిని గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని చంద్రబాబు పేర్కొన్నారు. 1959 అక్టోబర్ 21న లడఖ్లో చైనా సైనికుల దాడిని తిప్పికొడుతూ పది మంది పోలీసులు వీరమరణం పొందారని, వారి త్యాగానికి గుర్తుగా ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని నిర్వహిస్తున్నామని గుర్తుచేశారు. ఖాకీ అంటే బాధ్యత..పోలీసు అంటే భరోసా అని అభివర్ణించారు. ప్రమాదం జరిగినా, నేరం చోటుచేసుకున్నా ముందుగా గుర్తుకొచ్చేది పోలీసులేనని అన్నారు. ఎల్లప్పుడూ విధుల్లో ఉంటూ ప్రజల కోసం సేవలందించే విభాగం పోలీసు శాఖ అని పేర్కొన్నారు. దుర్గగుడి శరన్నవరాత్రులు, విజయవాడ ఉత్సవ్ వంటి కార్యక్రమాల నిర్వహణ నుంచి వీఐపీల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ వరకు పోలీసుల పాత్ర కీలకమని చెప్పారు. ప్రజల ఇళ్లలో పండుగ వెలుగులు నింపేందుకు పోలీసులు తమ కుటుంబాల పండుగలకు దూరంగా ఉండాల్సి వస్తోందని పేర్కొన్నారు. అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకోవడం కేవలం సానుభూతి కాదని, అది సమాజ బాధ్యతని స్పష్టం చేశారు.

**ఏపీ పోలీసులకు ప్రత్యేక గుర్తింపు**

క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవడంలో, నేరాలను ఛేదించడంలో ఆంధ్రప్రదేశ్ పోలీసులకు మంచి ట్రాక్ రికార్డు ఉందని సీఎం అన్నారు. గతంలో ఫ్యాక్షన్ను నియంత్రించడం, తీవ్రవాదాన్ని ఎదుర్కోవడం, మత కలహాలను అరికట్టడంలో పలువురు అధికారులు, సిబ్బంది అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారని గుర్తుచేశారు. ఇటీవల ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం దేశ రక్షణకు భంగం కలిగించే కుట్రలను ఛేదించిందని తెలిపారు. ఈ చర్యలతో ఏపీ పోలీసుల ప్రతిష్ట మరింత పెరిగిందని, దేశ భద్రతలో కీలకంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని అభినందించారు.

**పోలీసింగ్లో మానవత్వం ముఖ్యం**

పోలీసు విధుల్లో ధైర్యం ఎంత అవసరమో మానవత్వం కూడా అంతే అవసరమని చంద్రబాబు అన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి వ్యక్తి తన సమస్యకు పరిష్కారం లభిస్తుందనే ఆశతో వస్తారని, కొందరు భయంతో, మరికొందరు కన్నీళ్లతో వస్తారని పేర్కొన్నారు. వారి సమస్యలను మానవత్వంతో పరిష్కరించాలని సూచించారు. పోలీసు యూనిఫాం బాధితులకు అభయాన్ని ఇవ్వాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఒక్కరికీ గౌరవం దక్కాలని అన్నారు. పోలీసుల తక్షణ స్పందన ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని, ప్రతి చర్య పోలీసు శాఖ ప్రతిష్టను ఇనుమడింపజేసేలా ఉండాలని సూచించారు. నేరస్థుడికి ఖాకీని చూస్తే భయం కలగాలని, బాధితుడికి పోలీసులంటే నమ్మకం ఏర్పడాలని స్పష్టం చేశారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి**

నేరాలు చేసే పద్ధతులు మారుతున్న నేపథ్యంలో దర్యాప్తు విధానాలు కూడా మారాలని సీఎం సూచించారు. ఒక్క ఫోన్ కాల్, ఒక్క లింక్ లేదా ఒక్క మెసేజ్తో జీవితాంతం కష్టపడి సంపాదించిన డబ్బును సైబర్ నేరగాళ్లు దోచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చదువుకున్నవారు సైతం సైబర్ మోసాల బారిన పడుతున్నారని పేర్కొంటూ, ఇలాంటి నేరాలను అరికట్టేందుకు పోలీసులు ఆధునిక దర్యాప్తు పద్ధతులను అనుసరించాలని అన్నారు. రాజకీయ ముసుగులో జరిగే నేరాలను సహించకూడదని, రాజకీయాలు నేరస్థులకు రక్షణ కల్పించకూడదని స్పష్టం చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే రౌడీలపై కఠినంగా వ్యవహరించాలని, సోషల్ సైకోలుగా మారి సమాజంలో అలజడి సృష్టించే వారిని ఉపేక్షించకూడదని పోలీసులకు సూచించారు.

**ఏపీ పోలీస్ అంటే టెక్నాలజీలో టాప్ కావాలి**

నేరాన్ని ఛేదించడం పోలీసుల సమర్థతకు నిదర్శనమైతే, నేరం జరగకుండా నివారించడం అత్యుత్తమ పోలీసింగ్కు గుర్తింపు అని చంద్రబాబు పేర్కొన్నారు. నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు నేరాల దృశ్యాలను గుర్తించేందుకు ఉపయోగపడతాయని, డేటా విశ్లేషణ ద్వారా నేరాల వెనుక ఉన్న వాస్తవాలను తెలుసుకోవచ్చని చెప్పారు. డ్రోన్లు పోలీసుల నిఘా పరిధిని పెంచుతాయని, కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత విశ్లేషణ దర్యాప్తు సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని వివరించారు. దేశవ్యాప్తంగా 'ఏపీ పోలీస్ అంటే టెక్నాలజీలో టాప్' అనే గుర్తింపు రావాలని చంద్రబాబు ఆకాంక్షించారు. ప్రజలకు మెరుగైన భద్రత కల్పిస్తూ, ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని నేరాల నివారణకు పోలీసులు మరింత సమర్థంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## ఈ నెల ఇరవై ఐదు వరకు పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించవద్దు - సుప్రీంకోర్టు సంచలన మరియు కీలక ఆదేశాలు!



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**
ఆంధ్రప్రదేశ్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు అత్యంత కీలకమైన ఆదేశాలను జారీ చేసింది. రాష్ట్రంలో ఎన్నికలు అత్యంత పారదర్శకంగా జరగాలని, పోటీ చేసే ప్రతి అభ్యర్థికి నామినేషన్ వేసే అవకాశం సక్రమంగా కల్పించాలని స్పష్టం చేసింది. పెద్ద ఎత్తున హింస జరిగినట్లు ఫిర్యాదులు అందిన పందొమ్మిది మున్సిపాలిటీలలో నామినేషన్ల గడువు తేదీలను పొడిగించాలని, అంతేకాకుండా అభ్యర్థులందరికీ తగిన భద్రత కల్పించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఈ నెల ఇరవై ఐదు వరకు పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితాను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రకటించవద్దని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అలాగే నామినేషన్లు వేయని చోట అదనంగా నలభై ఎనిమిది గంటల సమయం పెంచాలని, డీజీపీ తదితరులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు సమాచారం.

## నరసరావుపేటలో తీవ్ర ఉద్రిక్తత - వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ అభ్యర్థి భర్తపై తెలుగుదేశం పార్టీ కార్యకర్తల మూకుమ్మడి దాడి మరియు తీవ్ర గాయాలు!



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**
ఆంధ్రప్రదేశ్ లోని నరసరావుపేట ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియ అత్యంత ఉద్రిక్త వాతావరణంలో కొనసాగుతున్న సమయంలో తీవ్రమైన ఘర్షణ చోటుచేసుకుంది. పిడుగురాళ్ల జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ అభ్యర్థి భారతి మరియు ఆమె భర్త అయిన పెద్ద లక్ష్మిరెడ్డిని లక్ష్యంగా చేసుకుని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భౌతిక దాడికి పాల్పడినట్లు సమాచారం వెలువడింది.
ఈ అకారణ దాడిలో తీవ్రంగా గాయపడిన పెద్ద లక్ష్మిరెడ్డికి ఒంటిపై పలుచోట్ల బలమైన గాయాలు కావడంతో, కుటుంబ సభ్యులు మరియు పార్టీ శ్రేణులు ఆయనను వెంటనే మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

## చంపుతామంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతను బెదిరించిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అనుచరులు - గుంతకల్లులో తీవ్ర కలకలం రేపుతున్న ఆడియో వైరల్!

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**
ఆంధ్రప్రదేశ్ లోని గుంతకల్లులో జరుగుతున్న జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ మరియు మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నేతల బెదిరింపులు తీవ్ర కలకలం రేపుతున్నాయి.
పామిడి మండలం కొత్తపల్లికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి రమేష్ ను నామినేషన్ వేయవద్దని, ఒకవేళ వేస్తే కాళ్లు విరగొడతామంటూ గుంతకల్లు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గుమ్మన?? జయరాం వర్గీయులు ఫోన్ ద్వారా హెచ్చరించినట్లు సమాచారం వెలువడింది.
ఈ మేరకు తెలుగుదేశం పార్టీ నేత చేసినట్లు చెబుతున్న సదరు హెచ్చరికల ఆడియో క్లిప్ ప్రస్తుతం సోషల్ మీడియాలో




విపరీతంగా వైరల్ అవుతోంది.

## కడప జిల్లాలో తీవ్ర ఉద్రిక్తత - వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి నామినేషన్ పత్రాలను చించివేసిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు!



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**
ఆంధ్రప్రదేశ్ లోని కడప జిల్లాలో సోమిరెడ్డిపల్లె-2 ఎంపీటీసీ స్థానానికి సంబంధించి తీవ్ర ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఆర్టీఐ జనరల్ సెక్రటరీ భూమిరెడ్డి నారాయణరెడ్డి సతీమణి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి భూమిరెడ్డి భారతి తన నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్తుండగా, తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆమెను మార్గమధ్యంలో అడ్డుకున్నట్లు తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. ఈ ఉద్రిక్త పరిస్థితుల క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆమె వెంట ఉన్న నామినేషన్ పత్రాలను బలవంతంగా లాక్కుని చించివేసినట్లు సమాచారం వెలువడింది.

## పులివెందులలో తీవ్ర ఉద్రిక్తత - వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బైకును దగ్ధం చేసిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు!

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**
ఆంధ్రప్రదేశ్ లోని పులివెందుల పార్లపల్లి రోడ్డులో ఉదయం పూట తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి శ్రీరాములు ఇంటి వద్ద నిలిపి ఉంచిన బైకును తెలుగుదేశం పార్టీ శ్రేణులు కావాలనే నిప్పు పెట్టినట్లు తీవ్రమైన ఆరోపణలు వెలువడ్డాయి. ఈ దుర్ఘటనలో బైక్ పూర్తిగా దగ్ధమైపోయింది. ఈ దారుణానికి పాల్పడిన వారు వెంటనే అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం అందింది. స్థానిక రాజకీయాలలో చోటుచేసుకున్న ఈ అరాచక ఘటన ఒక్కసారిగా కలకలం రేపింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి



చేరుకుని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుపుతున్నారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నూతన అధ్యాయం - వచ్చే వారం కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల ఆధ్వర్యంలో రెండు అత్యంత కీలక సమావేశాలు!



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**
తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ మరియు జల వనరుల వినియోగానికి సంబంధించి అత్యంత ప్రాముఖ్యత కలిగిన రెండు కీలక సమావేశాలు వచ్చే వారం జరగనున్నాయి. ఇందులో భాగంగా ఈ నెల ఇరవై ఆరవ తేదీన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశం జరగనుండగా, అదేవిధంగా ఈ నెల ముప్పవ తేదీన గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ సమావేశాలలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు మరియు నిపుణులైన ఇంజనీర్లు ప్రత్యక్షంగా పాల్గొననున్నారు. ప్రధానంగా కృష్ణా జలాలలో వాటాలు, వివిధ ప్రాజెక్టుల అనుమతులపై ఇరు రాష్ట్రాలు పరస్పరం చేసుకున్న ఫిర్యాదులు, నీటి వినియోగం అలాగే విద్యుత్ ఉత్పత్తి తదితర అంశాలపై ఈ భేటీలలో విస్తృతంగా చర్చించే అవకాశం ఉంది.

## ఎన్నికల కోలాహలం - ప్రజాస్వామ్యం ఖూనీ: మున్సిపల్, జెడ్పీటీసి, ఎంపీటీసి, పంచాయతీ ఎన్నికల వేళ పార్టీల దాడులు - జర్నలిస్టులకు లేని స్వేచ్ఛ, ఆకాశాన్నంటుతున్న ఎలక్ట్రానిక్ వస్తువులు, ఫోన్ల ధరలపై ప్రజల ఆగ్రహం!

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**
రాష్ట్రంలో జెడ్పీటీసి, ఎంపీటీసి, మున్సిపల్ ఎన్నికల వేళ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలు పరస్పరం దాడులు చేసుకుంటూ రాజకీయంగా కొట్లాడుకుంటున్న తీరుపై ప్రజలు తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలగోసనుపట్టించుకునేనాథుడే కరువయ్యాడని విమర్శిస్తున్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ విపక్ష శ్రేణులపై, సామాన్య ప్రజలపై దాడులు చేయడమే నిత్య కృత్యంగా మార్చుకున్నారని ప్రజలు మండిపడుతున్నారు.
ప్రజా సమస్యలపై, ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించడానికి వెళ్తున్న జర్నలిస్టులకు, రిపోర్టర్లకు కనీసం స్వేచ్ఛ, స్వతంత్రాలు లేకుండా చేస్తున్నారని, “మాకు అధికార పార్టీ అండదండలు ఉన్నాయి” అంటూ బెదిరింపులకు పాల్పడుతూ రిపోర్టర్లపై దాడులు చేస్తుంటే పాలకులకు కన్ను కనిపించడం లేదా అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ తగ్గించామని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, గ్రౌండ్ లెవల్‌లో




సామాన్య ప్రజలపై పన్నుల భారం విపరీతంగా పెరిగిపోయిందని వాపోతున్నారు.
గతంలో రూ. 16,000 లేదా రూ. 17,000 ఉన్న స్మార్ట్ ఫోన్ ధర ఇటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నుల విధానం వల్ల నేడు ఏకంగా రూ. 30,000 నుంచి రూ. 35,000 వరకు పెరిగిపోయిందని, సామాన్య మధ్యతరగతి ప్రజలు, విద్యార్థులు ఒక ఫోన్ కొనాలన్నా సగం ధర పెరిగిపోయి భారంగా మారిందని ఎద్దేవా చేస్తున్నారు.మరోవైపు, ఆంధ్రప్రదేశ్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పెద్ద ఎత్తున హింస జరిగినట్లు ఫిర్యాదులు అందిన మున్సిపాలిటీలలో నామినేషన్ల గడువు తేదీలను పొడిగించాలని, ఈ నెల 25 వరకు పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించవద్దని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.పల్నాడుతో సహా రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనైనా కార్యకర్తలు మీ పార్టీల జెండాలు మోయాలని, కానీ నాయకులు మాత్రం స్వార్థ రాజకీయాలకోసం తగాదాలు పెట్టుకుంటున్నారు. నాయకులు ఇక్కడ కొట్లాడుకుని రేపు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లిపోతారని, సొంత ఇళ్లను వదిలి ఇబ్బంది పడుతున్న సామాన్య ప్రజల సమస్యలను మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు.
ఇప్పటికైనాప్రజల సమస్యలను పట్టించుకోకుండా, ప్రభుత్వం విడుదల చేసే నిధులను, కార్పొరేటర్లు మరియు నాయకులు పంచుకుంటూ తినడమే తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదని ప్రజలు మండిపడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు అవుతున్నా కనీసం ఒక్క ఇల్లు కూడా కట్టించలేదని, ఉచిత ఇసుకఇస్తామన్న హామీ ఏమైందని నిలదీస్తున్నారు.
ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలుబుద్ధి తెచ్చుకుని పద్ధతిగా నడుచుకోకపోతే, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని, డిపాజిట్లు కూడా దక్కవని తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.

## ఎన్నికల కోలాహలం - ప్రజల గోస: మున్సిపల్, జెడ్పీటీసి, ఎంపీటీసి, పంచాయతీ ఎన్నికల వేళ పార్టీలు కొట్టుకుంటున్నాయి కానీ ప్రజలకు ఒరిగింది ఏమైనా ఉందా? - డిఏపి, 20-20 ఎరువుల భారంతో, కరువుతో అల్లాడుతున్న రైతులు, ప్రజల ఆగ్రహం!

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**
రాష్ట్రంలో జెడ్పీటీసి, ఎంపీటీసి ఎన్నికల వేళ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలు పరస్పరం దాడులు చేసుకుంటూ రాజకీయంగా కొట్లాడుకుంటున్న తీరుపై ప్రజలు తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుత కరువు పరిస్థితులతో రైతులు తీవ్రంగా అల్లాడిపోతున్నారని, ఐదు ఎకరాలు ఉన్నవారికి, బోర్ల కింద సాగు చేసుకునే వారికి ప్రభుత్వాల నుంచి ఎలాంటి సాయం అందడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డిఏపి మరియు 20-20 వంటి ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, సచివాలయంలో బుక్ చేసుకున్నా కేవలం ఒక్క బస్తా మాత్రమే ఇస్తున్నారని, ఈ ఎరువుల బస్తాల ధరలు ఆకాశాన్నంటడంతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వాపోతున్నారు.
సకాలంలో ఎరువులు అందక, కరువుతో రైతులు గోసపడుతుంటే ఏ ప్రభుత్వమూ పట్టించుకోవడం లేదని, ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కేవలం అధికారం కోసం పార్టీలు కొట్లాడుకోవడం



సిగ్గుచేటని ప్రజలు మండిపడుతున్నారు.
మరోవైపు, ఆంధ్రప్రదేశ్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పెద్ద ఎత్తున హింస జరిగినట్లు ఫిర్యాదులు అందిన 19 మున్సిపాలిటీలలో నామినేషన్ల గడువు తేదీలను పొడిగించాలని, ఈ నెల 25 వరకు పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించవద్దని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.
పల్నాడుతో సహా రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనైనా కార్యకర్తలు మీ పార్టీల జెండాలు మోయాలని, కానీ నాయకులు మాత్రం స్వార్థ రాజకీయాల కోసం తగాదాలు పెట్టుకుంటున్నారు. నాయకులు ఇక్కడ కొట్లాడుకుని రేపు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లిపోతారని, సొంత ఇళ్లను వదిలి ఇబ్బంది పడుతున్న సామాన్య ప్రజల సమస్యలను మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు.
ఇప్పటికైనా ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, ప్రభుత్వం విడుదల చేసే నిధులను, కార్పొరేటర్లు మరియు నాయకులు పంచుకుంటూ తినడమే తప్ప ప్రజలకు గానీ, రైతులకు గానీ చేసిందేమి లేదని ప్రజలు మండిపడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు అవుతున్నా కనీసం ఒక్క ఇల్లు కూడా కట్టించలేదని, ఉచిత ఇసుక ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీస్తున్నారు.ఇప్పటికైనాపద్ధతిగానడుచుకోకపోతే రాబోయే ఎన్నికలలో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని, డిపాజిట్లు కూడా దక్కవని హెచ్చరిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన.. మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**
కల్వకుర్తి మండలం రఘుపతి పేట గ్రామానికి చెందిన వడ్డేమాన్ భరత్ కుమార్ (25)మీ యాడ్స్ మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతి చెందిన భరత్ కుటుంబ సభ్యులను బుధవారం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పరమార్శించిన కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం. ఆ కుటుంబానికి ఎడ్మ కృష్ణారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.అన్ని విధాలుగా అండగా నిలుస్తామని భరోసా ఇవ్వడం కూడా జరిగింది.ఎడ్మ సత్యం తో పాటు గ్రామ నాయకులు పెరుమాండ్ల రవి.పవన్,మహేష్ మల్లేష్ శివ,సిపిఐ పరశు




రాములు,బాలు,లింగసానిపల్లి గ్రామ నాయకులు అజయ్,శీను,శివ, చెన్ను,కల్వకుర్తి బిఆర్ఎస్



నాయకులునాగేష్‌గౌడ్,కరోనాఖాదర్,మొక్రం ,ఖాదర్,యాదయ్య,జితేందర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించినారు.

## స్థానిక ఎన్నికల నామినేషన్ల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు శాంతిభద్రతల పరిరక్షణలో గోకవరం పోలీసుల అప్రమత్తత.. ప్రజల నుంచి ప్రశంసలు




**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**
స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నేపథ్యంలో గోకవరం ఎంపీడీవో కార్యాలయం వద్ద పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఎన్నికల అధికారులకు నామినేషన్లు సమర్పిస్తున్న క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.
గోకవరం ఎస్సై పవన్ కుమార్, మహిళా ఎస్సై నాగమణి ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ పోలీసు సిబ్బందికి తగిన సూచనలు అందిస్తున్నారు. నామినేషన్ల కేంద్రం పరిసరాల్లో అనవసర రద్దీ లేకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు సంయమనంపాటించేలా పోలీసులు అప్రమత్తంగా




వ్యవహరిస్తున్నారు.విధినిర్వహణలో బాధ్యతా యుతంగా వ్యవహరిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా చర్యలు చేపడుతున్నగోకవరంపోలీసులసేవలుఅభినంద నీయమనిపలువురు ప్రశంసిస్తున్నారు.ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకుపోలీసులుఅందిస్తున్నసేవలుప్రశంసనీ యమనిస్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ మరియు జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ నామినేషన్ల వేళ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల గృహ నిర్బంధం – తీవ్ర ఉద్రిక్తతకు దారితీసిన ముందస్తు అరెస్టుల పర్వం!



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**

ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ మరియు జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ నామినేషన్ల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతల మధ్య కొనసాగుతోంది. ఈ కీలక సమయంలో వైయస్సార్ జిల్లా వ్యాప్తంగా పలువురు ప్రముఖ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ గృహ నిర్బంధం చేశారు. ప్రొద్దుటూరులో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మైదుకూరు వెళ్లకుండా పోలీసులు పటిష్టంగా అడ్డుకోగా, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా, పులివెందుల వేంపల్లిలో సతీష్ రెడ్డి, నరేన్ రెడ్డిలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అత్యంత ప్రాముఖ్యత కలిగిన నామినేషన్ల ప్రక్రియలో ప్రత్యక్షంగా పాల్గొనేందుకు వెళ్తున్న అధికార ప్రతిపక్ష నేతలను ఇలా అడ్డుకోవడం మరియు నిర్బంధించడం రాష్ట్ర రాజకీయ వర్గాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# పులివెందులలో పోలీసుల తీరుపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం – కూటమి నేతల అండతోనే దాడులంటూ సంచలన ఆరోపణలు!



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**

ఆంధ్రప్రదేశ్ లోని పులివెందులలో పోలీసు వ్యవస్థ అత్యంత క్షీణించి, అత్యంత దారుణమైన స్థితికి దిగజారిపోయిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న కూటమి పార్టీల నేతలు, పోలీసుల ప్రత్యక్ష సహకారంతోనే విచ్చలవిడిగా దాడులకు పాల్పడుతున్నారని ఆయన స్పష్టమైన ఆరోపణలు గుప్పించారు. స్థానికంగా జరిగిన చికెన్ షాపులు దగ్ధం చేసిన ఘటనలో సీసీ కెమెరాలలో దుండగుల కదలికలు అత్యంత స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, బాధ్యులపై పోలీసులు ఇప్పటివరకు ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకోలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులైన పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలు ఇస్తోందా లేక అధికారంలో ఉన్న కూటమి నేతలే చెల్లిస్తున్నారా అంటూ ఆయన పోలీసుల పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చిత్తూరు జిల్లాలో తీవ్ర ఉద్రిక్తత – మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామిపై తెలుగుదేశం పార్టీ శ్రేణుల దాడి కలకలం!



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**

ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరు జిల్లాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జెడ్పీ ఛైర్మన్ కార్యాలయం వద్ద పరిస్థితులు ఒక్కసారిగా వేడెక్కాయి. పెనుమూరు జెడ్పీటీసీ స్థానానికి నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్లిన మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామిపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు దాడి చేసినట్లు తీవ్రమైన ఆరోపణలు వెలువడ్డాయి. ఈ నామినేషన్ పర్వ సమయంలో కార్యాలయం వద్దకు భారీ సంఖ్యలో చేరుకున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తీవ్ర నిరసనలు తెలుపుతూ అరాచకానికి పాల్పడినట్లు సమాచారం అందింది. ప్రధాన రాజకీయ నేతను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఈ అనూహ్య పరిణామం మరియు ఘర్షణ వాతావరణం ఉమ్మడి చిత్తూరు జిల్లా రాజకీయ వర్గాలలో తీవ్ర కలకలం రేపింది.

# సుప్రీంకోర్టు తాజా తీర్పు నేపథ్యంలో విజయవాడలో ఎన్నికల సంఘం అత్యవసర మరియు కీలక సమావేశం – పందొమ్మిది మున్సిపాలిటీల్లో ఎన్నికల నిర్వహణపై ముమ్మర కసరత్తు



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**

ఆంధ్రప్రదేశ్ లో సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పు నేపథ్యంలో విజయవాడ కేంద్రంగా రాష్ట్ర ఎన్నికల సంఘం అత్యంత కీలకమైన సమావేశాన్ని నిర్వహించింది. ఈ అత్యవసర భేటీలో ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేరా, సెక్రటరీ మల్లికార్జున, పోలీసు మహానిరీక్షకులు రాజకుమారి తదితరులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పందొమ్మిది మున్సిపాల్టీలలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై వీరు సుదీర్ఘంగా మరియు సమగ్రంగా కసరత్తు చేశారు. సుప్రీంకోర్టు జారీ చేసిన తాజా ఆదేశాలకు పూర్తి అనుగుణంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా ఎన్నికల ప్రక్రియను సజావుగా ముందుకు తీసుకెళ్లే దిశగా ఉన్నతాధికారులు విస్తృతంగా చర్చలు జరిపారు.

# వెన్నచర్లలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ : సూర్య ప్రతాప్ గౌడ్





**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**

పెద్దకొత్తపల్లి మండల పరిధిలోనీ వెన్నచర్ల గ్రామంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని బండారి పర్వతాలు మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు పెద్దకొత్తపల్లి మండల మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహంని రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం బండారి పర్వతాలు దంపతులకు పట్టు వస్త్రాలు సమర్పించి, శాలువాతో సన్మానించారు. నూతన గృహంలో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ దంపతులకు,హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పేదల సొంతింటి కల సాకారం కావడం సంతోషకరంప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడం సంతోషకరమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. విజయదశమి పర్వదినాన నూతన గృహంలోకి అడుగుపెట్టిన బండారి పర్వతాలు కుటుంబానికి గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన మంత్రి జూపల్లి కృష్ణా రావు మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ప్రత్యకమైన కృతజ్ఞతలు తెలిపారు . అలాగే కార్యక్రమానికి హాజరైన అతిథులను కుటుంబ సభ్యులు శాలువాలతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బై రాముడు,మాజీ ఎంపీటీసీ డి.రవికుమార్, కాంగ్రేస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరు రాంప్రసాద్,ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు డి. లక్ష్మీకాంతం, ఏ. నర్సింహా, వార్డు సభ్యులు,వంగూరి స్వామి, ఎండీ సుల్తానా ఇంతియాజ్, ఓర్సు నాగమ్మ, చిన్న సుల్తాన్, డి. మంజుల దేవరాజ్, డి. నాగరాజు, వస్త్రాల ఆంజనేయులు, కే. వెంకట్, డేగ బాలపీర్, ఎండీ ఖాజా, వంగ లింగస్వామి గౌడ్, బి. రాముడు నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో వైభవంగా ముఖ్యమంత్రి : రేవంత్ రెడ్డి దసరా పండగ వేడుకలు,

**-: కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ ఆంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు**

**-: జెమ్మి చెట్టుకు శాస్త్రోక్తంగా పూజలు, రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు,**

**డప్పు చప్పుళ్లు, గజమాలలు, పూల జల్లులు, సంప్రదాయ బతుకమ్మలతో గ్రామస్థుల ఘన స్వాగతం**

**-: చిన్ననాటి మిత్రులు, గ్రామ పెద్దలు, స్థానికులతో ముఖ్యమంత్రి ఆత్మీయ పలకరింపులు**











**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి మంగళవారం తన స్వగ్రామమైన నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయబద్ధంగా దసరా వేడుకల్లో పాల్గొన్నారు. స్వగ్రామానికి చేరుకున్న ముఖ్యమంత్రికి ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొనగా, ముఖ్యమంత్రి పర్యటన స్థానికుల్లో ఉత్సాహాన్ని నింపింది.

హెలికాప్టర్ ద్వారా రాక.. ప్రజాప్రతినిధుల ఘన స్వాగతం

హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో కొండారెడ్డిపల్లికి చేరుకున్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవ సహాయం తదితరులు స్వాగతం పలికారు.

అనంతరం ముఖ్యమంత్రి ఓపెన్‌టాప్ జీపులో గ్రామంలోకి బయలుదేరారు. మార్గమధ్యంలో గ్రామస్థులు, మహిళలు, అభిమానులు సంప్రదాయ పద్ధతుల్లో స్వాగతం పలుకుతూ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

డప్పు చప్పుళ్లు, పూల జల్లులతో స్వాగతం

ముఖ్యమంత్రి గ్రామంలోకి ప్రవేశించగానే గ్రామస్థులు డప్పు చప్పుళ్లు, గజమాలలు, పూల జల్లులతో ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు సంప్రదాయ బతుకమ్మలతో వేడుకలకు ప్రత్యేక శోభ తీసుకొచ్చారు. గ్రామీణ సంస్కృతి, తెలంగాణ సంప్రదాయాలు ప్రతిబింబించేలా స్వాగత కార్యక్రమాలు నిర్వహించారు.

ఓపెన్‌టాప్ జీపులో ప్రయాణిస్తూ ముఖ్యమంత్రి గ్రామ ప్రజలకు, చిన్ననాటి మిత్రులకు, అభిమానులకు అభివాదం చేశారు. గ్రామ పెద్దలు, స్థానికులతో ఆప్యాయంగా మాట్లాడి వారి పలకరింపులకు స్పందించారు. పండుగ వేళ తమ మధ్యకు వచ్చిన ముఖ్యమంత్రిని చూసి గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలుగ్రామానికి చేరుకున్న అనంతరం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక శ్రీ ఆంజనేయ స్వామివారి దేవస్థానాన్ని సందర్శించారు. ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి వేద పండితులు పూర్ణకుంభంతో, మంత్రోచ్చారణల నడుమ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.

అనంతరం ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ముఖ్యమంత్రి, ఆయన కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు సమర్పించారు. రాష్ట్ర ప్రజలందరికీసుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు కలగాలని ముఖ్యమంత్రి స్వామివారిని ప్రార్థించారు. కొట్ట మైసమ్మ ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలునాగర్ కర్నూల్ జిల్లా కొండారెడ్డిపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి కొట్ట మైసమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

**జెమ్మి చెట్టుకు శాస్త్రోక్తంగా పూజలు**

విజయదశమి వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి జెమ్మి చెట్టుకు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. దసరా పండుగలో విశిష్ట ప్రాధాన్యం కలిగిన జెమ్మి పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలోప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

అనంతరం ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి,సౌభాగ్యాలువెల్లివిరియాలనిఅభిలషించారు.

గ్రామస్థులు, చిన్ననాటి మిత్రులతో ఆత్మీయ పలకరింపులు

దసరా వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి తన చిన్ననాటి మిత్రులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలతో ఆత్మీయంగా ముచ్చటించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. స్వగ్రామంతో తనకున్న అనుబంధాన్ని చాటుతూ గ్రామస్థులతో స్నేహపూర్వకంగా గడిపారు.

కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామంలో విజయదశమి వేడుకల్లో పాల్గొనడం, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం, జెమ్మి పూజలో భాగస్వామి కావడం, గ్రామస్థులతో ఆత్మీయంగా మెలగడం ముఖ్యమంత్రి పర్యటనలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయాలకు ప్రతీకగా విజయదశమి వేడుకలుతెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో విజయదశమి పండుగకు విశిష్ట స్థానం ఉంది. కుటుంబ అనుబంధాలు, ఆధ్యాత్మిక విశ్వాసాలు, గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబించేలా కొండారెడ్డిపల్లిలో దసరా వేడుకలు సంప్రదాయబద్ధంగా కొనసాగాయి.

ముఖ్యమంత్రిపర్యటనసందర్భంగాప్రజాప్రతినిధుల ు, జిల్లా అధికారులు, గ్రామస్థులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వగ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి పండుగను జరుపుకున్న ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయం, సంతోషం, శాంతి, శ్రేయస్సును తీసుకురావాలని ఆకాంక్షించారు.

# పేద ప్రజలను ఆదుకునేందుకు నిరంతరం సేవలు సంచార దంత వైద్య వాహనం ప్రారంభించిన ఎమ్మెల్యే : కూచుకుల రాజేష్ రెడ్డి






**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**

( జిలకర బాలస్వామి జిల్లా ఇన్చార్జి )

పేద ప్రజలను ఆదుకోవడం కోసమే నిరంతరం సేవలందించడంతోపాటు పేద వర్గాలను ఆదుకునేందుకు నియోజకవర్గంలో విద్యా వైద్య రంగాల అభివృద్ధి కోసం కూచుకుల ఫౌండేషన్ ద్వారా ముమ్మా రంగా సేవ కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం విజయదశమి సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి తో కలిసి డాక్టర్ కూచుకుల్ల సరితా రెడ్డి వాహనాల పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు దంత వైద్యం అందుబాటులోకి తేవడం కోసం కూచుకుల ఫౌండేషన్ ఏర్పాటు చేసిన సంచార దంత వైద్య వాహనంను ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ సరిత రెడ్డి తో కలిసి ఎమ్మెల్సీ కూచుకుల దామోదర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతా ప్రజలకు దంత వైద్యం ప్రజలకు అందుబాటులో కి తేవాలన్న లక్ష్యంతో దంత వైద్య వాహనాన్ని ఏర్పాటుచేసి ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో సంచరించి ప్రజలకు ఉచితంగా దంత వైద్యం అందించేందుకు వివాహనంలో దంత వైద్యుడు తో పాటు సిబ్బంది దంత వైద్యానికి అవసరమైన పరికరాలు ఇతర సౌకర్యాలు అందులో అందుబాటులో ఉంటాయని అన్నారు.

**ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు**

ఇప్పటికే ఫౌండేషన్ ఆధ్వర్యంలోవివిధ పాఠశాలలకు ఫర్నిచర్ సైన్స్ బోర్డులు పంపించేయడంతో పాటు విద్యార్థులకు అవసరమయ్యే నోట్ బుక్స్ పుస్తకాలు తదితర వాటినీ అందించడం జరిగిందని పేద విద్యార్థులు ఉన్నంత విద్యను చదువుకునేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. రాబోయే కాలంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను ముమ్మారంగా చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫౌండేషన్ ద్వారా విద్య వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నిజాముద్దీన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జక్కరాజు కుమార్ రెడ్డి డిసిసి అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రాయికల్ మార్కండేయదేవాలయంలో దుర్గాదేవి దర్శించుకున్న ఆధ్యాత్మిక సనాతన పరిరక్షకులు ఆడెపు సంగీత రాజమౌళి

త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:



జగిత్యాల జిల్లా రాయికల్ శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయం పద్మశాలి సేవా సంఘం లో విశ్వపాలని సేవా సమితి ద్వారా మండపాములో ఉన్న దుర్గ దేవిని దర్శించుకున్న సామాజికవేత్త ఆధ్యాత్మిక సనాతన ధర్మ పరిరక్షకులు ఆడెపు సంగీత రాజమౌళి

ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారిని పూజిస్తే భయాలు తొలగి ధైర్య సాహసము పెరిగి భక్తులు విశ్వసిస్తారు శత్రువు బాధలు నరదృష్టి వంటి ప్రతికూల నుంచి అమ్మవారు రక్షిస్తున్నారని నమ్ముతారని భావిస్తున్నాము అందరు బాగుండాలని నీళ్ల కొరత తీర్చాలని కరెంటు కష్టాలు తొలగాలని ఎటువంటి కరువు ఉండకూడదని ప్రజలందరినీ కాపాడాలని దేవి శరన్నవరాత్రులని కోరుతున్నానని దేవి అందరిని అనుక్షణం కాపాడలని ఆడేపు సంగీత రాజమౌళి కోరారు

## గ్రామ పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ రామ్ భీష్మ గారి గౌరవ వేతనమే దసరా కానుక

త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

డిండిచింతపల్లి: పండుగలు ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలనే సంకల్పంతో డిండిచింతపల్లి గ్రామ సర్పంచ్ రామ్ భీష్మ గారు మానవతా దృక్పథంతో ముందడుగు వేశారు. దసరా పండుగ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి తన గౌరవ వేతనాన్ని కానుకగా అందజేసి ఆదర్శంగా నిలిచారు.

గ్రామ అభివృద్ధిలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, ప్రజలకు అవసరమైన సేవలు అందించడం వంటి బాధ్యతలను వారు నిరంతరం నిర్వహిస్తున్నారని సర్పంచ్ రామ్ భీష్మ పేర్కొన్నారు. సిబ్బంది సేవలను గుర్తించి, దసరా పండుగను వారి కుటుంబాలతో సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో తన రెండు నెలల గౌరవ వేతనం రూ " 12,000 లను వారికి అందజేసినట్లు తెలిపారు.

ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తూ, గ్రామ పంచాయతీ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధులు ప్రజల కోసం మాత్రమే కాకుండా, ప్రజలకు సేవలందించే సిబ్బందిని కూడా గౌరవించి ప్రోత్సహించాలని ఈ సందర్భంగా సూచించారు.

సర్పంచ్ రామ్ భీష్మ గారి ఔదార్యంపై గ్రామ పంచాయతీ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

"పదవులు ప్రజల సేవ కోసండ ఆదాయం సమాజ



శ్రేయస్సు కోసం" అనే భావనతో సర్పంచ్ రామ్ భీష్మ గారు తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

డిండిచింతపల్లి గ్రామ పంచాయతీ

## ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యం (ఎల్నినో) కారణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి.జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.

త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యం (ఎల్నినో) కారణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని, క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు, సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో వ్యవసాయ, ఉద్యానవన, నీటి పారుదల, విద్యుత్, సంబంధిత అధికారులతో ఎల్నీనోపై తీసుకోవలసిన చర్యలు గురించి సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

ఎల్నీనో ప్రభావం వల్ల మహబూబాబాద్ జిల్లాలో ఈ వర్షాకాలంలో 889.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండే అని, ప్రస్తుతం 679.9 శాతం మిల్లీమీటర్ల మాత్రమే నమోదు అయిందన్నారు,

మొత్తంగా జిల్లాలో మైనస్ 24 శాతం మాత్రమే వర్షపాతం నమోదు అయ్యిందన్నారు.

గత సంవత్సరం ఇప్పటివరకు 1042.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయిందన్న అన్నారు,

లోటు వర్షపాతం నమోదు కానీవి జిల్లాలో (10) మండలాలు కాగా, పాక్షికంగా (8) మండలాల్లో మాత్రమే వర్షం పడిందన్నారు.

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో నేపథ్యంలో ( ఎల్ ని నో ) కారణంగా రైతులు వచ్చే సీజన్లో వరి పంట వేయవద్దని, ప్రత్యామ్నాయ పంటలు అయినా పప్పు దినుసులు, మినుములు, పెసర్లు, వేరుశెనగలు, కందులు, నూనె గింజలు, పొద్దు తిరుగుడు, కుసుమలు, నువ్వులు, తదితర అధిక డిమాండ్ ఉన్న పంటలను పండించాలని తద్వారా అధిక లాభాలు పొందవచ్చని కలెక్టర్ తెలిపారు, ఈ పంటలకు నీటి వనరులు తక్కువ అవసరం ఉంటాయని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగు చేయవచ్చు అని తెలిపారు, ఇటి పంటలను మార్కెటింగ్ చేయుటలో ఉద్యానవన శాఖ, స్వయం సహాయక



బృందాల చేత మంచి మార్కెట్ కల్పించాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ విషయంలో క్షేత్రస్థాయిలో వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల శాఖ, విద్యుత్, తదితర అన్ని విభాగాల అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని, కరపత్రం, పోస్టర్లు, మెసేజ్ ల రూపంలో ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని తెలిపారు.

ప్రణాళికా ప్రకారం నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, త్రాగునీరు, సాగునీరు అవసరాలకు సరిపడా అంచనాలు గ్రామస్థాయిలో సిద్ధం చేసి ముందుకు సాగాలని, సూచించారు,

విబిజీ రాంజీ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రవేశపెట్టిన పథకాలు ఫామ్ పాంట్, తదితర వ్యవసాయ ఆధారిత పనులు జిల్లాలోని సుమారు 5వేల మంది రైతులకు లబ్ధి చేకూరే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి అమలుపరచాలని తెలిపారు, ఇప్పటికే జిల్లాలోని కొత్తగూడ, గంగారం, బయ్యారం మండలాలలో ప్రవేశపెట్టి అమలుపరచడం జరుగుతుందని అన్నారు.

పంటలకు సరిపడా విద్యుత్తును పొదుపుగా అందించాలని, వసతి గృహాలలో త్రాగునీరు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని,

రెడ్కు, సోలార్ పవర్ పాయింట్ లను వినియోగించుకోవాలని, అందుకు తీసుకోవలసిన చర్యల గురించి విద్యుత్ శాఖ వ్యవసాయ శాఖ అన్ని విభాగాల వారు ప్రత్యేక కార్యచరణ ద్వారా ముందుకు సాగాలని తెలిపారు.

వివిధ సామాజిక మాధ్యమాలు, సోషల్ మీడియా, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల చేత, కళా ప్రదర్శనలు నిర్వహిస్తూ, సంబంధిత శాఖ వారు రైతుల ఫోన్ నెంబర్లకు నేరుగా మెసేజీలు పంపించాలని కలెక్టర్ సూచించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఎల్ నీ నో పై విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో కూడా ఒక రైతు వచ్చే సీజన్లో ఇబ్బంది పడకుండా ఉండేందుకు ముందస్తుగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జిల్లాలో ఇప్పటికే మిషన్ వైవిధ్యం ద్వారా ప్రజల్లోకి వెళ్లడం జరుగుతుందని, కలెక్టర్ అన్నారు.

జిల్లాలో అక్టోబర్ 22 నుండి నవంబర్ 30 వరకు కెత్ బచావో అభియాన్ మండలాల వారిగా గ్రామాల వారిగా క్లస్టర్ల వారిగా బ్లాక్ ల వారీగా ప్రత్యేక ప్రచార అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులలో పూర్తి అవగాహన పెంచి ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గ్రామాల వారిగా త్రాగునీరు, అవసరాలకు అనుగుణంగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, స్థానిక నీటి వనరులను ఉపయోగించుకోవడం కోసం సిద్ధంగా ఉండాలని, యాక్షన్ ప్లాన్ నివేదికను తనకు సమర్పించాలని కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలను ఆదేశించారు.

గ్రౌండ్ వాటర్, వాతావరణ పరిస్థితులు మార్పుల చేర్పుల నివేదికలను ఎప్పటికప్పుడు రైతులకు అందించి అపరి మొత్తం చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, హౌసింగ్ పిడి పురుషోత్తం, జిల్లా రెవెన్యూ అధికారిని నాగలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయచంద్ర, ఉద్యానవన శాఖ అధికారి జినుగు మరియన్నా, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, అడిషనల్ డిఆర్డిఓ మల్లేశ్వరి,

## అచ్చంపేట నియోజకవర్గ ప్రజలందరికీ విజయదశమి మరియు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:




నాగర్‌కర్నూల్ జిల్లా- !పూలతోరణాల పరిమళాలతో, బతుకమ్మల రంగుల అందాలతో, విజయదశమి విజయోత్సాహాలతో మీ ప్రతి ఇల్లు సంతోషంతో నిండిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

ఈ పండుగలు ప్రతి కుటుంబంలో ఆనందాన్ని, ఆయురారోగ్యాలను, ఐశ్వర్యాన్ని, శాంతి సౌభాగ్యాలను నింపాలని, మన సంస్కృతి సంప్రదాయాలు మరింతగా వెలుగొందాలని ఆకాంక్షిస్తున్నాను.

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి మీ జీవితాల్లో నూతన ఆశలకు, విజయాలకు నాంది కావాలి. బతుకమ్మ పండుగ మన తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు, మన సంస్కృతి వైభవానికి ప్రతీకగా నిలవాలి. మీ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి అడుగులో విజయం తోడుగా నిలవాలని కోరుకుంటూ..ద మీకు, మీ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక విజయదశమి మరియు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు!ఆప్యాయతతో,డా. దండు సిర!!!

## తొర్రూరులో జమ్మి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.



త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

దసరా పండుగను పురస్కరించుకుని తొర్రూరు పట్టణంలోని 1వ వార్డులో మరియు శ్రీ కృష్ణమందిరంలో నిర్వహించిన జమ్మి పూజ కార్యక్రమాల్లో పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా నిర్వహించిన జమ్మి పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. దసరా పండుగ విజయానికి, శుభానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సిరిసంపదలు వెల్లివిరియాలని, ప్రజలందరికీ విజయదశమి శుభాలను అందించాలని

## మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఘనంగా కేవీఆర్ డైరీ ఫామ్ ప్రారంభోత్సవం






త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో 7వ వార్డు రాజాలిపేట శివారులో ఏర్పాటు చేసిన లికె వి ఆర్ డైరీ ఫామ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ పాల్గొని కేవీఆర్ డైరీ ఫామ్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా చైర్ పర్సన్ నిర్వాహకుడు శ్రీనివాస్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపార రంగంలో నూతన సంస్థల ఏర్పాటు స్థానిక ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు, పట్టణ ఆర్థిక అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. కేవీఆర్ డైరీ ఫామ్ మరింత అభివృద్ధి సాధించి, ప్రజల ఆదరణ పొందాలని కోరుకున్నారు, అదేవిధంగా పాలలో క్వాలిటీని మెయింటైన్ చేయాలని ఇలాంటి కల్తీ లేకుండా సహజసిద్ధమైన పాల ను ప్రజలకు అందించాలని కోరారు.

ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ నీరుటి హైమా లక్ష్మీనారాయణ,మాజీ పట్టణ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య, మాజీ జెడ్పిటిసి జెమినిటి వెంకటేశ్వర్లు, 28వ వార్డు కౌన్సిలర్ బొల్లు రాజు, 30వ వార్డు కౌన్సిలర్, గాడిపెల్లి లావణ్య చరణ్ గౌడ్,జిల్లా నాయకులు ఎడ్ల రమేష్, 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోట సుభాష్, గోనే శ్యాం కుమార్,, 26వ వార్డు కౌన్సిలర్ శ్రీదేవి,బాలు నాయక్, 12వ వార్డు కౌన్సిలర్ చిట్యాల జనార్ధన్కె.వి.ఆర్ నిర్వాహకులు, కుటుంబ సభ్యులు పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం. అమరుల స్ఫూర్తితో ప్రజా రక్షణకు అంకితభావంతో పనిచేయాలి: జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్



త్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులకు ఘన నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్, ఐఏఎస్, ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్

విధి నిర్వహణలో ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్, ఐఏఎస్‌తో కలిసి అమర పోలీసులకు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు.

హాట్ స్ప్రింగ్స్ ఘటన అమరుల త్యాగానికి ప్రతీక

1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద దేశ రక్షణ విధుల్లో ప్రాణాలు కోల్పోయిన పది మంది పోలీసు సిబ్బంది త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. దేశ అంతర్గత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో పోలీసుల పాత్ర కీలకమని, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరుల త్యాగాలు ప్రతి పోలీసు అధికారికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

అమరవీరుల కుటుంబాలకు అండగా పోలీసు శాఖ

తెలంగాణలో గతంలో నక్సలిజం ప్రభావం తీవ్రంగా ఉన్న సమయంలో అనేక మంది పోలీసులు ప్రజల రక్షణ కోసం ప్రాణత్యాగం చేశారని ఎస్పీ గుర్తుచేశారు. విధి నిర్వహణలో చేసిన త్యాగాలను స్మరించుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

దేశవ్యాప్తంగా 154 మంది పోలీసులకు నివాళి

2025 సెప్టెంబర్ 1 నుంచి 2026 ఆగస్టు 31 వరకు దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన 154 మంది పోలీసు సిబ్బంది త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకోవడం మనందరి బాధ్యతని ఎస్పీ అన్నారు. వీరిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన నలుగురు పోలీసు సిబ్బంది ఉన్నారని తెలిపారు. అమరుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

పోలీస్‌ప్రజల మధ్య సత్సంబంధాలే లక్ష్యం

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం అనగా బుధవారం 21 నుంచి అక్టోబర్ 31న నిర్వహించే సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి, జాతీయ ఐక్యత దినోత్సవం వరకు పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ ప్రజలకు పోలీసు శాఖను మరింత చేరువ చేసే పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు. పోలీస్‌ప్రజల మధ్య పరస్పర నమ్మకాన్ని బలోపేతం చేస్తూ, ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించేందుకు జిల్లా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

ప్రజల భద్రతే పోలీసు శాఖ ప్రథమ కర్తవ్యం. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల రక్షణకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలి అని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
గురువారం , అక్టోబర్,22, 2026
www.trinetnews.com

# ఒక్క నిమిషం ఆగి చదవండి... ఆలోచించండి!

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

ఈ నిజాన్ని తెలంగాణ బీసీ కులాల పట్టభద్రులు ఎలా జీర్ణించుకుంటున్నారు..?
మన హక్కులను కాలరాసే దోపిడీ వర్గాలకు ఓట్లు వేసి, మన బీసీ పిల్లల భవిష్యత్తును మనమే దశాబ్దాలుగా చిదిమేస్తున్న చేదు నిజాన్ని తెలుసుకోలేక గుడ్డిగా ఓటేస్తున్నామా? విద్యావంతులమై ఉండి కూడా మన హక్కుల కోసం రాజకీయాధికార దిశగా ఎందుకు అడుగులు వేయలేకపోతున్నాం?
మన ఓటుతో మన భవిష్యత్తును మనమే నాశనం చేసుకునే ఈ చైతన్యరాహిత్యాన్ని తుడిచేసి, ఇకనైనా మన చదువును మన సమాజపు ఆత్మగౌరవ పోరాటానికి ఆయుధంగా మలచాల్సిన బాధ్యత మన బీసీ సమాజం మీద ఉంది.
మార్పు కోసమే మన బీసీ రాజ్యాధికారం!
చెన్న శ్రీకాంత్ బీసీ




నల్గొండ – వరంగల్ – ఖమ్మం
పట్టభద్రుల MLC అభ్యర్థి..

# రావణ వధ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్, చైర్ పర్సన్ జ్యోతి రమేష్ నాయక్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

మహబూబాబాద్ పట్టణంలో దసరా పండుగను పురస్కరించుకొనివిజయదశమివేడుకలుభక్తిశ్రద్ధలతో , ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే,మున్సిపల్ చైర్ పర్సన్ జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం నిర్వహించిన రావణ వధ కార్యక్రమంలో పాల్గొన్నారు
.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పండుగ ప్రతి ఒక్కరికీ ధర్మం, నిజాయితీ, ఐక్యత, సత్యం పట్ల నిబద్ధతను గుర్తుచేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రావణ వధ కార్యక్రమం ద్వారా చెడును విడనాడి, మంచిని ఆచరిస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐకమత్యాన్ని పెంపొందించుకోవాలనే సందేశం ప్రజల్లోకి వెళ్తుందని తెలిపారు.




మహబూబాబాద్ పట్టణ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని, ప్రజలందరి జీవితాల్లో విజయం, అభివృద్ధి, ఆనందం నిండాలని ఆకాంక్షించారు.
ఈ యొక్క కార్యక్రమంలో వైస్ చైర్మన్ పూర్ణపు



సోమయ్య , డి ఈ ఉపేందర్, మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్లు, 36 వార్డుల కౌన్సిలర్లు,మున్సిపల్ సంబంధిత అధికారులు సిబ్బంది, పోలీస్ శాఖ అధికారులు, భక్తులు ప్రేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు లూథరన్ హైస్కూల్ విద్యార్థి ముప్పిడి ప్రసాద్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

జిల్లాస్థాయి అండర్ 14,, 16 జూనియర్ అథ్లెక్స్ పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేసినట్లు రాజమహేంద్రవరం లూథరన్ హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ డి శ్రీకాంత్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన గోకవరంలోని మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా లూథరన్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ నిడదవోలు ఎమ్మార్ బాలికల కళాశాలలో బుధవారం పోటీలు ఘనంగా నిర్వహించారని ఈ పోటీలలో జాంపేట లూథెరన్ హైస్కూల్ విద్యార్థి ముప్పిడి ప్రసాద్ లాంగజంప్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. వచ్చేనెల నవంబర్ 14 నుంచి 16 వరకు హైదరాబాదులో జరిగే జాతీయ పోటీల్లో మన





తూర్పుగోదావరి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని నిర్వాహకులు బండి ప్రదీప్ వెల్లడించారు. ముప్పిడి

# సౌదీ అరేబియాలోని అభా హైట్స్‌లో వైభవంగా ‘సాటా’ బతుకమ్మ సంబరాలు







ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

సౌదీ అరేబియా అభా హైట్స్‌లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాటా) కమ్యూనిటీ భాగస్వామ్యంతో, స్వాతీ, డా. జయ శంకర్ తేడ్ల కుటుంబం ఆధ్వర్యంలో దసరా, సద్దుల బతుకమ్మ, దుర్గాష్టమి వేడుకలను కుటుంబ సభ్యులు, మిత్రుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 120 మందికి పైగా హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

**“భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు“**

సాయంత్రం 5 గంటలకు దుర్గాపూజ, ఆయుధ పూజ, సామూహిక దుర్గా అష్టోత్తర శతనామ అర్చన కార్యక్రమాలతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం సామూహిక దుర్గా హారతి నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ చేరి, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ లయబద్ధంగా నృత్యాలు చేశారు. విదేశీ గడ్డపై తెలంగాణ పండుగ వైభవాన్ని చాటిచెప్పిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి.

**“ఐదు రకాల సద్దులతో సంప్రదాయ విందు“**

ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన తెలుగు సంప్రదాయ విందును బిర్యానీ డైన్ హోటల్‌కు చెందిన అబ్దుల్ రషీద్, ఆయన బృందం సిద్ధం చేసింది. అతిథులకు అరటి ఆకుల్లో వడ్డించిన విందులో ఐదు రకాల సద్దులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెరుగన్నం సద్ది, చింతపండు పులిహోర సద్ది, నిమ్మకాయ సద్ది, కొబ్బరి సద్ది, నువ్వుల సద్దులతో పాటు వివిధ పండుగ వంటకాలను అతిథులు ఆస్వాదించారు. ఈ విందు తెలుగు సంప్రదాయ ఆతిథ్యానికి అద్దం పట్టింది.

**“ఐదు దక్షిణ భారత రాష్ట్రాల ప్రజల భాగస్వామ్యం“**

తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు చెందిన భారతీయులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రాంతాలు వేరైనా సంస్కృతి, సంప్రదాయాలు, ఆప్యాయతలు ప్రజలను ఒక్కచోట చేర్చగలవని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

**“వాలంటీర్ల సేవలకు అభినందనలు“**

వేడుకల విజయవంతానికి సహకరించిన వాలంటీర్లను నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. అందమైన సంప్రదాయ పూల బతుకమ్మలను రూపొందించిన జెన్నీ కొమ్మినేని, స్రవణి, సుజిత్, గణేష్‌ల కృషిని ప్రశంసించారు. అలాగే కార్యక్రమ సమన్వయం, వేదిక అలంకరణ, అతిథుల ఏర్పాట్లు, విందు వడ్డనలో సహకరించిన సునీల్, రఘు, కళ్యాణ్, కృష్ణ, జాఫర్‌తో పాటు ఇతర తెలుగు వాలంటీర్ల సేవలను కొనియాడారు.
కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అతిథులు, వాలంటీర్లు, సహకరించిన ప్రతి ఒక్కరికీ స్వాతీ మరియు డా. జయ శంకర్ తేడ్ల కుటుంబ సభ్యులుకృతజ్ఞతలు తెలిపారు.
సౌదీ అరేబియాలో నివసిస్తున్న తెలుగు ప్రజలు తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ, భావితరాలకు వాటిని పరిచయం చేస్తూ, భారతీయ సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడంలో ఇటువంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.
సాటా తెలుగు సంస్కృతిని చాటుతూ, సమాజాన్ని కలుపుతూ, సంప్రదాయాలను నిలుపారు

# కేతగుడిపి కాంగ్రెస్ ఎంపీటీసీ అభ్యర్థిగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి నామినేషన్ దాఖలు



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

తర్లుపాడు మండలం కేతగుడిపి గ్రామ ఎంపీటీసీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి తర్లుపాడు ఎంపీడీవో కార్యాలయంలో తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ జీవయ్య తర్లుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ హుస్సేన్, తర్లుపాడు మండల మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ సయ్యద్ రహమతుల్లా మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ... “కేతగుడిపి అభివృద్ధే నా లక్ష్యం. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతాను. ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో గెలుస్తానని“ ధీమా వ్యక్తం చేశారు.

# పుంగనూరులో అదనపు పోలీసు బలగాల మోహరింపు



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

పుంగనూరు పట్టణంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం చోటుచేసుకున్న ఘర్షణల



దృష్ట్యా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పట్టణంలోని కొత్తఇండ్లు మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు పుంగనూరులో అదనపు పోలీసు బలగాలను మోహరించినట్లు ఎస్పీ ధీరజ్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగేలా కేంద్రం పరిసర ప్రాంతాల్లో నిరంతరం నిఘా ఉంచాలని, అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు అధికారులను ఆయన ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఘర్షణలకు పాల్పడినా, ప్రజాశాంతికి భంగం కలిగించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ ధీరజ్ హెచ్చరించారు

# శ్రీధర వెలేరు ఎంపీటీసీ అభ్యర్థిగా తాళ్లూరి సురేష్ నామినేషన్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

శ్రీధర వెలేరు ఎంపీటీసీ స్థానానికి కూటమి బలపరిచిన అభ్యర్థిగా తాళ్లూరి సురేష్ బుధవారం నామినేషన్‌దాఖలు చేశారు.
మండల కేంద్రంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆయన తననామినేషన్‌పత్రాలను సమర్పించారు.



అనంతరంఆయన మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన కూటమి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.శ్రీధర వెలేరు గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని,అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానని తాళ్లూరి సురేష్ హామీ ఇచ్చారు.తన విజయానికి సహకరించాలని ఓటర్లను, కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో కూటమికి చెందిన మండల నాయకులు,కార్యకర్తలు, గ్రామ పెద్దలు,తాళ్లూరి సురేష్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సొంత ఊర్లో దసరా పండగ జరుపుకున్న ఎమ్మెల్యే



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సొంత గ్రామంలో గ్రామ ప్రజలతో కలిసి దసరా పండుగ కుటుంబ సమేతంగా కలిసి పండగ



జరుపుకున్నారు.దసరా పండగ సందర్భంగా ప్రజలందరూ ఈ విజయదశమి మీ జీవితాలలో సుఖ సంతోషాలు,ఆయురారోగ్యాలు, ఇవ్వాలని,అభివృద్ధి విజయాలను సాధించాలని చెడుపై మంచి అధర్మంపై ధర్మ విజయం సాధించినట్లు ప్రతి అడుగులో మీవిజయం సొంతం కావాలనిమనస్ఫూర్తిగా కోరుకున్నారు.పండగ సందర్భంగా భారీ సంఖ్యలో ప్రజలు,బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం జమ్మి చెట్టుకు పూజలు చేశారు.మన తెలంగాణసాంస్కృతి సాంప్రదాయాలలో దసరా పండుగకు అత్యంత విశిష్టమైన స్థానం ఉందని అన్నారు.

# పుంగనూరులో తొలిరోజు 12 నామినేషన్లు




ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

పుంగనూరు మండల వ్యాప్తంగా పంచాయతీల ప్రకారం ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి బుధవారం తొలిరోజు 12 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. మండల వ్యాప్తంగా ఉన్న పంచాయతీ వివరాల ప్రకారం తొలిరోజు దాఖలైన నామినేషన్ వివరాలు బోడెవారిపల్లిలో తెలుగుదేశం పార్టీ నుంచి 3, నేతిగుట్లపల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 2, పాలెంపల్లి, నెక్కుంది, భీమగానిపల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక్కొక్కటి, కుమ్మరనత్తం, మంగళం, రాగానేపల్లిలో తెలుగుదేశం పార్టీ నుంచి ఒక్కొక్కటి, సింగిరిగుంటలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక నామినేషన్ దాఖలైనట్లు అధికారులు తెలిపారు. మండలంలోని ఆయా ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి తొలిరోజు అందిన నామినేషన్ల వివరాలను ఎన్నికల అధికారులు వెల్లడించారు

# గోకవరం మండలంలో తొలి రోజు 7 ఎంపీటీసీ నామినేషన్లు స్వీకరణ

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**

గోకవరం మండల ప్రజా పరిషత్ ఎన్నికలు2026కు సంబంధించి బుధవారం ఉదయం 10.30 గంటలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని డీడబ్ల్యూఎంఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ ఏ. నాగ మహేశ్వరరావు ఫారం11లో ఎన్నికల నోటీసును ప్రచురించారు.

అనంతరం మండలంలోని వివిధ ఎంపీటీసీ నియోజకవర్గాల నుంచి ఏడు నామినేషన్లను స్వీకరించినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, గోకవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు.

నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి:

రంప ఎర్రంపాలెం2: వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పాటి నాగమణి (భర్త రామారావు).

రంప ఎర్రంపాలెం1: వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా అల్లాడి రత్న మాధురి (తండ్రి సింహాచలం).

గుమ్మలదొడ్డి: టీడీపీ అభ్యర్థిగా పెంతిమేను సింహాచలం (భర్త నరసింహమూర్తి).

ఇట్టికాయలపల్లిగాదెలపాలెం: వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా దార శ్రీను (తండ్రి చంటి).

కృష్ణునిపాలెం: వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా గెడ్డం ఆనందరావు (తండ్రి పోసియ్య).

అచ్యుతాపురం: జనసేన అభ్యర్థిగా తళాబత్తుల సుధారాణి (భర్త వెంకటేశ్వరరావు).

అచ్యుతాపురం: జనసేన అభ్యర్థిగా తళాబత్తుల పుష్పలత (భర్త చంద్రశేఖర్).

గోకవరం మండలంలో మొత్తం 20 ఎంపీటీసీ స్థానాలకు గాను బుధవారం ఏడు నామినేషన్లు స్వీకరించినట్లు అధికారులు వెల్లడించారు.

ఇట్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి
మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)
గోకవరం మండల ప్రజా పరిషత్.
పత్రికా డేట్‌లైన్‌ను సరిచేయండి
అధికారుల హోదాలను స్పష్టంగా రాయండి
నామినేషన్ జాబితాను పట్టికగా మార్చండి

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన పవన్ వాల్మీకి

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**



విజయదశమి(దసరా) పండుగ సందర్భంగా మంగళవారంనాడు తన స్వగ్రామమైన వంగుర్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పవన్ వాల్మీకి మర్యాదపూర్వకంగా కలిసి ముఖ్యమంత్రి కి విజయదశమి (దసరా) పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ఆలూరులో ప్రశాంతంగా ముగిసిన తొలి రోజు ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియ



**- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసిన పోలీసు అధికారులు.**

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**

ఆలూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసింది. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఎలాంటిఅవాంఛనీయసంఘటనలుచోటుచేసుకో కుండా ఆలూరు పోలీసు అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటూ, నామినేషన్ల కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నామినేషన్ల దాఖలు కోసం వచ్చే అభ్యర్థులు, వారి వెంట వచ్చే ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండాపోలీసులుభద్రతాచర్యలనుపర్యవేక్షించారు .నామినేషన్లకేంద్రాలవద్ద పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఎన్నికల నిబంధనలు పాటించేలా అభ్యర్థులకు అవసరమైన సూచనలు చేస్తూ, ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగేలా చర్యలు చేపట్టారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఇదే విధంగా భద్రతా చర్యలు కొనసాగిస్తూ, ప్రజలు, అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో ఎన్నికల కార్యక్రమాల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు.

మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంతో ఎన్నికల నిర్వహణలో పోలీసుల భద్రతా ఏర్పాట్లు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని సూచించారు. మొదటి రోజు 16 మంది నామినేషన్లు వేయగా అందులో 14 నామినేషన్లు వైసిపి పార్టీ, ఒక్క నామినేషన్ తెలుగుదేశం పార్టీ, ఒక్క నామినేషన్ స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ వేశారు.

# ఘనంగా దుర్గామాత విగ్రహ శోభాయాత్ర




**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**

పుంగనూరు పట్టణంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ఇందులో భాగంగా బుధవారం పుంగనూరు సుబేదారి వీధిలోని కాళికాదేవి ఆలయంలో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహాన్ని మార్వాడీ వర్గీయులు నిమజ్జనానికి తరలించారు. రథంపై అమ్మవారి విగ్రహాన్ని అలంకరించి, కోలాటాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ పట్టణంలో వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. పట్టణంలోని బ్రాహ్మణ వీధి, నగిరి వీధి మీదుగా ఊరేగింపును కొనసాగించారు. భక్తులు అడుగడుగునా అమ్మవారికి మహా మంగళహారతులు సమర్పించి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు

# విమర్శ కుంగుబాటుగా మారకూడదు. పరిశీలనగా మార్చుకో.. పరిహాసానికి లొంగిపోకు.

**ట్రైనెట్ న్యూస్ ప్రత్యేక కథనం**




ఒక టూత్ పేస్ట్ తయారీ కంపెనీలో ఉద్యోగులతో ఒక సమావేశం జరిగింది. ఆ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ఆ ఉద్యోగుల యొక్క ఉన్నతాధికారి ఒకరు ఇలా వివరిస్తున్నారు. "మన కంపెనీ తయారు చేసే టూత్ పేస్ట్ జనాల్లోకి మరింతగా చేరవేర్చేలాగా కంపెనీ ఒక ప్రణాళిక రూపొందించింది. దాని ప్రకారం మీలో ప్రతి నలుగురు ఒక జట్టుగా ఏర్పడి, రేపు ఉదయం 8 గంటలకల్లా ప్రతి జట్టుకి అప్పగించిన ఊరికి చేరుకోవాలి. ఆ ఊరిలో వివిధ వయసుల వారిగా ప్రజలను కలిసి, మన కంపెనీ నుంచి తయారయ్యే టూత్ పేస్టులకు సంబంధించి వారికి సమాచారం ఉందా? అవి ఎప్పుడైనా వాడారా? అందులో వారికి నచ్చని అంశాలు ఏంటి? నచ్చిన అంశాలు ఏంటి? మన టూత్ పేస్ట్ నుండి ఇంకా ఎలాంటి మార్పులు వారు కోరుకుంటున్నారు? అనే సమాచారాన్ని సేకరించండి. ఆ సమాచారాన్ని అంతా రేపు ఉదయం తిరిగి ఆఫీసులో మనందరం కలిసి చర్చిద్దాం. ఆ చర్చల ద్వారా మనందరం కలిసి, ఒక నిర్ణయం తీసుకుందాం." అని చెప్పారు.

ఇది వినగానే ఉద్యోగులందరూ ఒకరితో ఒకరు గుసగుసలాడటం మొదలుపెట్టారు. వారు ఏం చర్చించుకుంటున్నారో అర్థం కాక ఆ ఉన్నతాధికారి "ఈ ప్రణాళిక పట్ల మీకేమైనా అభ్యంతరాలు ఉంటే నాతో చెప్పండి" అని అడిగారు.

వెంటనే ఆ ఉద్యోగుల నుండి ఉన్నతాధికారికి "ఉదయం 8 గంటలకే ఆ ఊరికి ఎలా చేరుకోగలుగుతాం?" అని ఒకరు, "మా టీంలో నలుగురేనా? ఐదుగురు ఉంటే బాగుండేదేమో కదా" అని ఒకరు, "మేము వెళ్లిన ఊరిలో మేము అడిగిన సమాచారం అక్కడున్న ప్రజలు ఇస్తారా? అసలు మమ్మల్ని నమ్ముతారా?" అని ఒకరు, "ఆ ఊర్లో సమాచారం అంతా సేకరించిన తర్వాత మరుసటి రోజు ఆఫీసుకి రావాలా? అలసిపోతామేమో ఒక రోజు ఎందుకు సెలవు ఇవ్వట్లేదు?" ఇలా ఒకరు చెప్తూ ఉంటే ఆ ఉన్నతాధికారి ఆశ్చర్యపోయాడు.

అసలు సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం కంపెనీ యొక్క ఉత్పత్తులను పెంచడం కానీ ఆ విషయం తప్ప ఇతరత్రా అన్ని విషయాల పట్ల ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. ఇది గమనించి ఆ ఉన్నతాధికారి ఉద్యోగులతో ఇలా అన్నారు. "ఈ ప్రణాళికకు సంబంధించి విమర్శలు ఉన్న వారంతా చేతులు ఎత్తండి." అని. దాదాపుగా 80% మంది ఉద్యోగులు చేతులెత్తారు. "మీ విమర్శలతో పాటు, మరి మన కంపెనీ ఉత్పత్తుల వినియోగం పెరిగేలా ప్రణాళికలో ఏమేం మార్పులు బాగుంటుంది? అనే సలహా కూడా మిగతా ఉద్యోగులకి అర్థమయ్యేలా చెప్పగలిగిన వారు మాత్రమే చేతులెత్తండి" అని అడిగారు ఆ ఉన్నతాధికారి. రెండు నిమిషాల్లో అందరూ ఉద్యోగులు చేతులు కిందకి దించేశారు.

ఈ కథలో మనకు అర్థమయ్యేది ఏమిటి అంటే, తప్పులు వెతికి మరీ మనల్ని విమర్శించే వారు చాలా మంది మన చుట్టూనే ఉంటారు. క్రికెట్ ఆడే 11మంది ఎలా ఆడుతున్నారో, ఎలా ఆడితే మ్యాచ్ గెలిచేదో, ఎందువల్ల ఓడిపోయిందో చెప్పడానికి లక్షల మంది ఉంటారు. కానీ వాళ్ళు ఎవరూ కూడా ఆ 11 మందిలాగా నైపుణ్యంతో ఆడడానికి ముందుకు రారు. ఆ 11 మందికి ఆ విషయంలో సహాయం కూడా చేయరు. కేవలం విమర్శ చేస్తూ వెనకే ఉంటారు.

మనం ఒకసారి మన గ్రాడ్యుయేషన్(డిగ్రీ) సర్టిఫికెట్ ని పరిశీలిస్తే అందులో విశ్వవిద్యాలయానికి చెందిన ఒక ఉన్నతాధికారి సంతకం ఉంటుంది. అంటే మనం గ్రాడ్యుయేట్ చేసినట్టుగా ఆ ఉన్నతాధికారి ధ్రువీకరించినట్టు లెక్క. మనం గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినట్టు ధ్రువీకరించిన వ్యక్తి మనకన్నా పై స్థాయి అధికారి అన్నట్టే కదా. మరి అలాంటప్పుడు మన ఆలోచన లేదా మనం చేసిన పని మంచిదా చెడ్డదా అని విమర్శ చేసే వ్యక్తి మాత్రం ఆలోచన పరంగా, వ్యక్తిత్వ పరంగా మనకంటే పై స్థాయి వ్యక్తి కానవసరం లేదా? ఎవరు పడితే వారు చేసే విమర్శను మనం ఎందుకు స్వీకరించాలి? అలాంటి విమర్శలు అన్నింటికీ నువ్వు స్పందించి, సమాధానం ఇవ్వడం మొదలుపెడితే, విమర్శలు ఇంకా వస్తూనే ఉంటాయి. నువ్వు సమాధానం చెప్తూనే ఉంటావు.

గురుత్వాకర్షణ శక్తికి లోనై స్వేచ్ఛగా కదిలే వస్తువు తనపై పడే వాయువు ఒత్తిడికి గనక లోనైతే ఆ వస్తువు దిశ, గమ్యం రెండూ మారిపోతాయి.

అలాగే ఒక లక్ష్యం (గురుత్వాకర్షణ శక్తి) కోసం ఒక ప్రణాళికతో ముందుకెళ్లే వ్యక్తి తన గురించి ఏ మాత్రం తెలియని లేదా తన గెలుపు సహించని ఇతరుల విమర్శలకు (వాయువు ఒత్తిడికి) లోనై బాధ పడితే, తన ప్రణాళికలో తడబడి, లక్ష్యానికి దూరమవుతాడు.

ఆ విమర్శలు అన్నిటిలో, నిజంగా నీ గురించి, నీ సామర్థ్యం గురించి తెలిసి, మనస్ఫూర్తిగా నీ బాగు కోరి, నువ్వు మార్చుకోవాల్సిన నీ ఆలోచన లేదా ప్రవర్తన గురించి చెప్పిన సద్విమర్శను మాత్రమే పరిగణలోకి తీసుకోవాలి. మిగతా విమర్శలు అన్నింటిని నువ్వు మనసుదాకా తీసుకుని బాధపడి నీ ఆత్మ విశ్వాసం కోల్పోకు. వాటిగురించే ఆలోచిస్తూ ఉంటే జీవితంలో ముందుకు వెళ్లలేవు.

నువ్వు పరుగులు సరిగ్గా తీయక మ్యాచ్ ఓడిపోయినప్పుడు నిన్ను విమర్శించిన నోళ్ళన్నీ, మరొక మ్యాచ్ లో నువ్వు చేసిన పరుగుల ద్వారా నీ జట్టు గెలిచినప్పుడు వాటంతటవే మూతపడతాయి. కేవలం నీ గెలుపే అలాంటి విమర్శలు అన్నిటికీ సమాధానం కావాలి.

చివరిగా ఒక్కమాట:
ఎంత నిజాయితీగా ఉన్నా విమర్శించే వాళ్లుంటారు.
ఎంత మూర్ఖంగా ఉన్నా పొగిడే వాళ్లుంటారు.
వారి ఆశలు, అవసరాలే వాటికి మూలం.
వారి అభిప్రాయాల అద్దంలో
నీ వ్యక్తిత్వం చూసుకోకు మిత్రమా...

M. Jaya Krishna Reddy
M.S. (Counselling & Psychotherapy)
Motivational Speaker
Cell: 9640 21 55 41

# దుర్గామాత చీరల వేలం పాట కార్యక్రమంలో పాల్గొన్న తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**



దసరా పర్వదినం మరియు దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని తీదేడు రామాలయం వద్ద భక్తుల పూజలందుకుంటున్న జగజ్జనని శ్రీ దుర్గామాత అమ్మవారికి సమర్పించిన చీరల వేలం పాట కార్యక్రమం చాలా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారికి సమర్పించిన చీరలను వేలం పాట ద్వారా భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో దక్కించుకోవడం విశేషం. అమ్మవారి చీరను పొందడం అనేది భక్తులు దుర్గామాత పట్ల తమకున్న అచంచలమైన విశ్వాసానికి, భక్తికి ప్రతీకగా భావిస్తారు. జగన్మాత కరుణాకటాక్షాలు తమ కుటుంబాలపై ఎల్లప్పుడూ ఉండాలని, సకల శుభాలు కలగాలని భక్తులు ఈ సందర్భంగా మనసారా ప్రార్థించారు.గ్రామ ప్రజలకు అమ్మవారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలి సర్పంచ్

ఈ సందర్భంగా సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... "ఆదిపరాశక్తి శ్రీ దుర్గామాత అనుగ్రహంతో తీదేడు గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, గ్రామంలో శాంతి, సౌభాగ్యం, సిరిసంపదలు వెల్లివిరియాలని కోరుకుంటున్నాను. దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరిలో ధర్మబద్ధమైన జీవనం, ఆధ్యాత్మిక చింతన, సత్ప్రవర్తనను పెంపొందించాలి" అని ఆకాంక్షించారు. మరియు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిభావానికి, సనాతన సంప్రదాయాలకు, గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకలని పేర్కొంటూ, అమ్మవారి కృపాకటాక్షాలు ప్రతి ఇంటిపై ఉండాలని, ప్రతి కుటుంబం ఆనందం, ఆరోగ్యం, అభివృద్ధితో ముందుకు సాగాలని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తజనం గ్రామ ప్రజలు తదితరులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివిలిసంస్కరణ దినోత్సవంలో కలెక్టర్

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**



శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని లికలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.

బుధవారం అక్టోబర్ 21 పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మెదక్ ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, తో కలిసి లికలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొన్నారు. ముందుగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు.

రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా... విధులను నిర్వహిస్తూ అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని కలెక్టర్ గుర్తు చేశారు.

విరామం లేకుండా అనునిత్యం పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణే కాకుండా జిల్లా లో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో అలాగే.... అకాల వర్షం వచ్చినప్పుడు... ప్రకృతి విపత్తులు తలెత్తినప్పుడు తదితర సందర్భలల్లోప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ అధికారులు భాగస్వామ్యం అవుతున్నారన్నారు

ప్రతి రోజు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ తమ ప్రాణాలను పణంగా పెట్టి ధైర్యంగా ముందుకు వెళ్లే పోలీస్ అధికారులు స్ఫూర్తిదయాకమన్నారు

పోలీస్ అమరుల త్యాగాలను వృధా కానివ్వకుండా, వారి స్ఫూర్తితో మరింత బాధ్యతాయుతంగా శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయం గా విధుల్లో నిమగ్నం కావాలని పిలుపునిచ్చారు.

జిల్లా లో శాంతిభద్రతలు నెలకొని ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు

ప్రస్తుత సమాజంలో మారుతున్న నేర స్వరూపానికి అనుగుణంగా పోలీసులు సైతం ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ... అతి తక్కువ వ్యవధిలో ఎంతో చాకచక్యంగా సైబర్ నేరాలను ఛేదిస్తూ, నేరస్థులను పట్టుకుంటున్నారన్నారు

అమరవీరుల కుటుంబాలకు గిఫ్ట్ ప్యాక్ లు కలెక్టర్ ,ఎస్పీఅందించారు

వ్యాచారచన పోటీలలో ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు

ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ డీవి శ్రీనివాసరావు అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,సిఐలు, ఎస్హెచ్ఓ, తదితరులు పాల్గొన్నారు

# " జీవితాల్లో కష్టాలు ఆటంకాలు ఎదురైనప్పుడే మనిషి రాటు తేలుతాడు విజయాలు సాధిస్తాడు."

శశి మోహన కాంతి కిరణం...

(Only when faced with hardships and obstacles in life does a person become resilient and achieve success.)

జీవితంలో కష్టాలు మరియు అడ్డంకులను ఎదుర్కొన్నప్పుడు మాత్రమే మనిషి తట్టుకునే శక్తిని (స్థితప్రజ్ఞతను) పొంది విజయం సాధిస్తాడు."

మనిషి తన జీవన గమనంలో నిరంతరం ప్రయాణం చేస్తూనే ఉంటాడు ఆ ప్రయాణం ఎప్పుడూ పూలబాట కాదు. ఎన్నెన్నో ఎత్తు పల్లాలు ,సుఖదుఃఖాలు ,కష్ట నష్టాలు అన్నీ కూడా దాటవలసి ఉంటుంది.

కష్టాలు ఎదురైనప్పుడే మనిషి బలోపేతంగా తయారవుతాడు. కష్టాలకు కోర్చుకొన్ననే సుఖాలు దక్కును.. అన్నాడు ఒక మహాకవి. ఉలి దెబ్బలు తింటేనే రాయి అద్భుతమైన శిల్పంగా మారుతుంది.

నిప్పులో కాలిస్తేనే బంగారం అపరంజిగా మారుతుంది.

జీవితంలో ఎదురయ్యే కష్టనష్టాలు అనుభవాలు మనిషిని స్థితప్రజ్ఞుడిగా మారుస్తాయి . జ్ఞానవంతుడిగా తీర్చి దిద్దుతాయి. సుఖాలలో ఉన్న వ్యక్తి కష్టం యొక్క విలువను గ్రహించలేడు.

ఆకలితో ఉంటే గానీ మనిషికి అన్నం విలువ, ఆహారం విలువ తెలియదు.

Obstacles are they stepping stones for victory.

అవరోధాలే మనిషి విజయానికి సోపానాలు.థామస్ ఆల్వా ఎడిసన్ బల్బును కనిపెట్టడానికి ఎంతో కష్టపడ్డాడు. ఓటములు చవిచూచాడు. చివరికి విజయం సాధించాడు. పేదరికంలో పుట్టి ఎన్నో వ్యక్తిగత రాజకీయ పరజయాలను చవిచూసిన అబ్రహం లింకన్ అమెరికా అధ్యక్షుడు కాగలిగాడు.

కష్టాలు వచ్చినప్పుడు క్రుంగగూడదు. సుఖాలు వచ్చినప్పుడు పొంగకూడదు. ఇది ప్రతి మనిషి తెలుసుకోవలసిన నీతి. అందుకే అన్నారు "సోమరియై




తిరుగువాడు సూక్ష్మమ్ము గ్రహింపలేడు" అని. సుఖమైన జీవితం మనిషిని సోమరిగా అసమర్థుడుగా తయారు చేస్తుంది. అతనిలో నిద్రాణమై ఉన్న నైపుణ్యాన్ని దాచేస్తుంది. ఆ శక్తిని బయటకు తీసి ,పదును పెట్టి నప్పుడే కొత్త కొత్త ఆవిష్కరణలు జరుగుతాయి. కష్టాలు పడ్డప్పుడు మనిషి ఆ ఒరవడికి పదునెక్కుతాడు రాటుదేలుతాడు. దక్షిణ ఆఫ్రికాలో రైలు నుంచి కిందకి తోసిపడిన ఒక సాధారణ న్యాయవాది, ఒక అసాధారణ శక్తిగా గొప్ప నాయకుడిగా మారాడు. ఎవరో కాదు మహాత్మా గాంధీ. విపరీతమైన ఒత్తిడి ,వేడికి గురైనప్పుడు బొగ్గు అమూల్యమైన వజ్రంగా మారుతుంది. జీవిత ప్రయాణంలో ఎదురయ్యే ప్రతి కూలత మనిషిని తేజోవంతంగా మారుస్తుంది. విజేతకు ఆటంకాలు తాత్కాలికమైనవి. ప్రతి ఓటమిలోనూ విజేత తన లోపాలను గుర్తించి వాటిని అధిగమిస్తాడు.

అంతేకాదు కష్టాలలో ఉన్నప్పుడే మనిషి తన మిత్రులెవరో ,శత్రువులెవరో గ్రహిస్తాడు. ఇలా కష్టాలు మనిషిని తీర్చిదిద్దుతాయి .అతనికి ఒక ఆటంకం వల్ల గమనం ఆగిపోకుండా, కొత్త నైపుణ్యాలను నేర్చుకుంటూ సాగిపోయే గుణాన్ని అలవరుస్తుంది.

కష్టేఫలి అన్నారు అందుకే.

శుభోదయం ...శశిబాల

# విజయదశమి పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ చేతుల మీదుగా 'తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు' సినిమా పోస్టర్ లాంఛ్



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

కన్నడ చిత్ర పరిశ్రమలో 'సుప్రీమ్ స్టార్'గా గుర్తింపు తెచ్చుకున్న భార్గవ్ హీరోగా, దర్శకుడిగా తెరకెక్కిస్తున్న కొత్త సినిమా 'తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు'. ఆరియా మీనన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగు, కన్నడ భాషల్లో రూపొందిస్తున్నారు. కొసల క్రియేటివ్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై బండి నాగరాజు నిర్మిస్తుండగా.. మద్దినేని రమేష్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ లో ఉంది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన 70 శాతం చిత్రీకరణ పూర్తి చేశారు. దసరా పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ చేతుల మీదుగా 'తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు' సినిమా పోస్టర్ లాంఛ్ జరిపారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ – ఈ సినిమా పోస్టర్ లాంఛ్ చేయడం హ్యాపీగా ఉంది. ఇప్పటికే ఈ సినిమా మూడొంతుల షూటింగ్ పూర్తి చేసుకుంది. డిసెంబర్ లో ప్రేక్షకుల ముందుకు ఈ మూవీ రాబోతోంది. హీరో, డైరెక్టర్ భార్గవ్, ప్రొడ్యూసర్ నాగరాజు తో పాటు ఈ మూవీ కోసం కష్టపడుతున్న టీమ్ అందరికీ నా బెస్ట్ విశెస్ అందిస్తున్నా. ఈ సినిమా ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేసుకుని ప్రేక్షకుల ముందుకొచ్చి మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు.ప్రొడ్యూసర్ బండి నాగరాజు మాట్లాడుతూ – ఈ రోజు మా చిత్ర పోస్టర్ ను ఎమ్మెల్యే నవీన్ యాదవ్ గారు లాంఛ్ చేసి మాకు బెస్ట్ విశెస్ అందించడం సంతోషంగా ఉంది. మంచి క్వాలిటీతో ప్రొడక్షన్ పరంగా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాం. ప్రేక్షకులు కోరుకునే అన్ని అంశాలు మా సినిమాలో ఉంటాయి. యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ మా సినిమాను ఎంజాయ్ చేయవచ్చు. డిసెంబర్ లో మా సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తాం అన్నారు.

డైరెక్టర్, హీరో భార్గవ్ మాట్లాడుతూ – 'తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు' సినిమాతో తెలుగు ఆడియెన్స్ ముందుకు దర్శకుడిగా, హీరోగా వస్తున్నాను. ఈ అవకాశం కల్పించిన మా ప్రొడ్యూసర్ కు థ్యాంక్స్. మా టీమ్ అందరి సపోర్ట్ తో ఒక మంచి యూత్ ఫుల్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ సినిమా రూపొందిస్తున్నాను. షూటింగ్ మేము అనుకున్నట్లు బాగా జరుగుతోంది. మూవీ క్వాలిటీ, ఔట్ పుట్ తో సంతృప్తిగా ఉన్నాం. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి డిసెంబర్ లో మా సినిమాను రిలీజ్ కు తీసుకొస్తాం అన్నారు.నటీనటులు--భార్గవ్,,ఆరియా మీనన్,సాయి కిషోర్ N.G, యాషానా సన్నప్పనవర్, ఛత్రపతి శేఖర్,సుజాత రుద్రవరపు, ప్రేమ సాగర్, బెంగుళూరు రజినీ ,మైసూరు సుజాత,ఢీశ్రీఖతీఖియ ఖుఃఅఙ ,కిల్లి క్రాంతి, , టేస్టీ తేజ, , గడ్డము నవీన్, జబర్దస్త్ శాంతకుమార్, లుంగి మామ ( K- ర్యాంప్) ఫేమ్ తదితరులు

టెక్నీషియన్స్‌డీవోపీ -- సాయి కృష్ణ,

కో డైరెక్టర్ – కె పి అరవింద్

మ్యూజిక్ -- పెద్దపల్లి రోహిత్

పాటలు -- విష్ణువర్ధన్, వెనిగల్ల రాంబాబు

పబ్లిసిటీ డిజైనర్ -- వివారెడ్డి

డిజిటల్ : లాభ డిజిటల్ మీడియా

పి ఆర్ ఓ -- చందు రమేష్

బ్యానర్ -- కొసల క్రియేటివ్ వర్క్స్ ప్రై.లి.

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ -- మద్దినేని రమేష్

ప్రొడ్యూసర్ -- బండి నాగరాజుస్క్రిప్ట్, డైరెక్షన్ -- భార్గవ్ బి. వి.

# జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ కు నేషనల్ హెల్త్ మిషన్ ఆరోగ్యలో పని చేస్తున్న డాక్టర్లు వివిధ క్యాడర్లో పనిచేస్తున్న..

- సిబ్బంది వేతనసవరణ కావాలని పిఆర్సీలు ఇవ్వాలని.. వినతిపత్రం





ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.నేషనల్ హెల్త్ మిషన్ ఆరోగ్య విభాగంలో వర్క్ చేస్తున్న డాక్టర్లు మరియు వివిధ క్యాడర్లో పనిచేస్తున్న సిబ్బంది వేతన సవరణ సవరణ కావాలని పిఆర్సీలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత పెంచాలని కోరారు

**ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ**

నేషనల్ హెల్త్ మిషిన్ అనేది ఒకప్పుడు యూపీ ప్రభుత్వ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశవ్యాప్తంగా ఒక ప్రభుత్వ విధానం ఉండాలని దేశ ప్రజలందరికీ వైద్యం అందాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రారంభించింది...

జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విషయంలో మీ వంతు సహకారం ఉండాలని కోరారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగస్తులు అందరికీ 1,2 తేదీల లోనే జీతాలు వస్తున్నాయని అన్నారు.. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరిగింది వాస్తవం అని అన్నారు....

జగిత్యాల నియోజకవర్గంలోనే అత్యధికంగా పల్లె దావకానాలు తీసుకురావడం జరిగింది.

ఇప్పుడున్న పరిస్థితులలో ఆర్థిక ఇబ్బందులు ఎంతగా ఉన్నా మీ డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మరియు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యలను పరిష్కరించే విషయంలో నా వంతు కృషి చేస్తానని అన్నారు

అలాగే జగిత్యాల పట్టణ హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన సీనియర్ అసిస్టెంట్ శీలం ప్రవీణ్ తండ్రి రాజమౌళి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వెంట రఘు రాజయ్య హరిచరన్ కోలగాని మధు తదితరులు వున్నారు

# బంతి పూలవనంల మారిన రాయికల్ పట్టణం..



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

జగిత్యాల జిల్లాలోని రాయికల్ పట్టణంలో దసరా మరియు బతుకమ్మ పండుగలను పురస్కరించుకొని ప్రజలు భక్తులు పెద్ద మొత్తంగా పువ్వులు కొనడానికి మార్కెటుకు తరలి రావడంతో రాయికల్ మార్కెట్ స్థానిక అంగడి బజార్ లోని పాత బస్టాండ్ నుంచి మార్కెట్ మీదగా ఇటిక్యాల్ క్రాస్ రోడ్ మీదుగా గాంధీ బొమ్మ వరకు మొత్తం రోడ్లకు ఇరువైపులా పూల వ్యాపారులు బంతి పువ్వులు చామంతి పువ్వులు గులాబి పూలు రోడ్లపై పెట్టుకొని వ్యాపారం చేసుకుంటూ రకరకాల పువ్వులు అమ్ము తు ఉంటే స్థానిక ప్రజలు పువ్వులు కొనడానికి ఎగబడుతున్నారు. దసరా పండక్కి దేవుని చిత్రపటానికి మరి వాహన పూజ సమయంలో వాహనాలకు బంతిపూల దండలు మరియు ఇళ్లలో గృహప్రవేశం గాని ఇండ్లలో మరియు వ్యాపారస్తుల దుకాణాల యందు ప్రధాన ద్వారం యందు బంతిపూల దండలు మరియు అదేవిధంగా మహిళలందరూ బతుకమ్మ సంబరాల్లో బతుకమ్మలకు బంతిపూల దండలు కొరకు బంతిపూలు కొనడానికి జనం ఎంతో ఎగ బడుతున్నారు. ఎన్నడూ లేనివిధంగా కనివిని ఎరుగని రాయికల్లో పూల వ్యాపారము రోడ్లకు ఇరువైపులా చూస్తుంటే చాలా ముచ్చటగా ప్రజలు తిలకిశీచారు రోడ్లకు ఇరువైపులా ఉన్న పూల వ్యాపారస్తులను చూస్తుంటే పెద్ద పెద్ద నగరాలు పట్టణాలను దాటి రాయికల్ పూల వ్యాపారం చాలా ఆనందంగా ఉన్నదని మహానగరంల మారిపోయిందని పువ్వులు చూస్తుంటే చాలా సంతోషంగా ఉన్నదని అందరూ ఆనందం మాయమయ్యారు.

# జగిత్యాలలో విజయదశమి వేడుకల్లో పాల్గొన్న మాజీ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని జగిత్యాల పట్టణంలోని 40వ వార్డులో రుద్ర భవాని సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజల అనంతరం అమ్మవారి సన్నిధిలో జమ్మి చెట్టును ఏర్పాటు చేయగా, నిర్వహించిన జమ్మి పూజా కార్యక్రమంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా జమ్మి ఆకులను పరస్పరం పంచుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను



జరుపుకోవడం మన సంప్రదాయమని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యువసేన సభ్యులు, 40వ వార్డు ప్రజలు, మహిళలు, భక్తులు,



భగవత్ బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను భక్తిప్రపత్తులతో నిర్వహించారు.

# రాయికల్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు కొండపల్లి రవీందర్రావు, పదవి బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గం

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

జగిత్యాల జిల్లా రాయికల్ మార్కెట్ కమిటీ చైర్మన్గా కొండపల్లి రవీందర్రావు దసరా సందర్భంగా పాలకవర్గం తో ప్రమాణ స్వీకారం చేశారు విజయదశమి పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజలు అనంతరం బాధ్యతలు స్వీకరించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు ఘాజంగి నందయ్య సహకారంతో మార్కెట్ కమిటీని అభివృద్ధి చేస్తానని రైతులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి వారి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లుఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి,సింగిల్ విండో అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి, డైరెక్టర్లు కాంగ్రెస్ మండల పట్టణ నాయకులు పాల్గొని పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు అలాగే కొండపల్లి రవీందర్రావు పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన రాయికల్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు రాయికల్ పట్టణ



అధ్యక్షుడు వాసం రాజేందర్ రాయికల్ పట్టణ ఎనిమిదో వార్డు కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్ తెలిపారు

# పోలింగ్ స్టేషన్లు, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మిశ

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మిశ సంబంధిత అధికారులను ఆదేశించారు.నందిగామ మున్సిపల్ పరిధిలోని పోలింగ్ స్టేషన్లు, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత నందిగామ జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించిన కలెక్టర్, ఓటర్లు తమ పోలింగ్ బూత్‌లను సులభంగా గుర్తించేలా స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం నందిగామ కె.వి.ఆర్. కళాశాలలో సిద్ధం చేస్తున్న స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, స్ట్రాంగ్ రూముల్లోని కిటికీలను



చెక్కలతో కాకుండా పూర్తిగా ఇటుకలతో మూసివేయాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి ప్రజలకు, సిబ్బందికి వేర్వేరు ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన సూచిక బోర్డులను స్పష్టంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి సమగ్ర శిక్షణ అందించాలని ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను కలెక్టర్



ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులకు, ప్రజలకు నియమావళిపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు

# అదనంగా లక్ష ఎకరాలకు సాగునీరు: మంత్రి జూపల్లి కృష్ణారావు





**నార్లాపూర్ నుంచి ఎల్లూరు రిజర్వాయర్‌లోకి నీటి విడుదల.. కాలువల పనులు పూర్తయ్యేందుకు మరో మూడు నెలలు**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

నార్లాపూర్ నుంచి ఎల్లూరు రిజర్వాయర్‌లోకి నీటిని విడుదల చేయడంతో మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పరిధిలో అదనంగా లక్ష ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుబాటులోకి రానుందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. సాగునీటితోపాటు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా అవసరమైన చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. నార్లాపూర్, ఎల్లూరు రిజర్వాయర్ల నుంచి 1,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం ద్వారా కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, వనపర్తి నియోజకవర్గాల్లో అదనంగా లక్ష ఎకరాలకు సాగునీటి సదుపాయం కలగనుందని పేర్కొన్నారు.

**బీఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టుల నిర్లక్ష్యం**

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వహించారని జూపల్లి విమర్శించారు. ప్రాజెక్టులను పూర్తిచేయకుండా అసంపూర్తిగా వదిలేసిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో నిలిచిపోయిన పనులను తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు.

**మరో మూడు నెలల్లో కాలువల పనులు పూర్తి**

నార్లాపూర్ నుంచి ఏదుల వరకు కాలువల తవ్వకం, బ్రిడ్జిల నిర్మాణం వంటి కీలక పనులు ఇంకా కొనసాగుతున్నాయని మంత్రి వివరించారు. మార్గమధ్యంలో మూడు చోట్ల తవ్వకాలు చేపట్టాల్సి ఉందని, కొన్ని ప్రాంతాల్లో రాతి నేల ఉండటంతో పనులు పూర్తి చేయడానికి సమయం పడుతోందని చెప్పారు.

కాలువల నిర్మాణం, బ్రిడ్జిల పనులు పూర్తికాకుండా నీటిని విడుదల చేస్తే అది మధ్యలోనే నిలిచిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ పనులు పూర్తయ్యేందుకు మరో మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉందని తెలిపారు.

**వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి**

మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా ఆ పార్టీ నేతలు ప్రాజెక్టుల క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకోకుండా విమర్శలు చేస్తున్నారని జూపల్లి అన్నారు. నిర్మాణ పనులు పూర్తికాకుండా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. ప్రాజెక్టుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాల ఆధారంగా మాట్లాడాలని బీఆర్ఎస్ నేతలకు సూచించారు. గాలి మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# కేంద్ర నిధులను అడ్డుకునేందుకే వైసీపీ కుట్రలు: ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



నెల్లూరు, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

కేంద్రం నుంచి వచ్చే నిధులు అడ్డుకునేందుకు స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా కుట్రలు చేస్తుందంటూ వైసీపీపై నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మండిపడ్డారు. వైసీపీ.. క్రిమినల్ లిటిగెంట్ పార్టీగా మారిపోయిందని విమర్శించారు. వైసీపీ వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పతనమైందని తెలిపారు. బుధవారం నెల్లూరులో ఆయన మాట్లాడుతూ.. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ అటు సంక్షేమం.. ఇటు అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోందని అన్నారు. ఈ ప్రభుత్వానికి అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం అలవాటుగా పెట్టుకున్నారంటూ వైసీపీ చీఫ్ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. సుప్రీంకోర్టు తీర్పును కూడా తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారంటూ వైసీపీ సోషల్ మీడియాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు, కూటమి నేతలపై వైసీపీ దాడులు చేస్తూ వారే కోర్టును తప్పుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ క్రిమినల్ లిటిగెంట్ పార్టీకి సరైన గుణపాఠం చెప్పాలని ప్రజలకు ఆయన సూచించారు. నెల్లూరు రూరల్‌లోని 36 స్థానాల్లో 8 ఏకగ్రీవమయ్యాయని తెలిపారు. మరో 9 స్థానాల్లో వైసీపీ ప్రధాన అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకున్నారని చెప్పారు. డమ్మీ అభ్యర్థులు మాత్రమే బరిలో నిలిచారని పేర్కొన్నారు. 17 స్థానాల్లో వైసీపీ పోటీ లేనట్లే అయిందని అన్నారు. నెల్లూరు రూరల్‌లో జెన్‌జీలకు అవకాశం ఇస్తానని తాను ముందే చెప్పానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భీమినేని వేదశ్రీ 44 డివిజన్ నుంచి అవకాశం ఇచ్చామని.. ఆమె ఎన్నిక ఏకగ్రీవమైందని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చెప్పారు.

# ఆర్థిక కష్టాలను అధిగమించి.. అధ్యాపక వృత్తే లక్ష్యంగా హనుమకొండ పరిశోధక విద్యార్థికి అండగా ఎన్ఎఫ్ఎస్‌సీ ఫెలోషిప్

హనుమకొండ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

ఉన్నత విద్యను కొనసాగించాలనే పట్టుదలకు ఆర్థిక సహాయంతోడైతేలక్ష్యసాధనకుమార్గంసుగమమవుతుందని హనుమకొండ జిల్లాకు చెందిన పరిశోధక విద్యార్థి అర్జున్ కుమార్ (పేరు మార్చారు) ప్రయాణం చాటుతోంది. షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల జాతీయ ఫెలోషిప్ (ఎన్ఎఫ్ఎస్‌సీ) పథకం ద్వారా అందుతున్న సాయం ఆయన పీహెచ్‌డీ పరిశోధనను కొనసాగించేందుకు అండగా నిలుస్తోంది.

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి చెందిన అర్జున్ కుమార్ ఉన్నత విద్యాభ్యాసంలో ఆర్థిక, సామాజిక అవరోధాలను ఎదుర్కొన్నారు. పరిమిత వనరులతో చదువు, పరిశోధన ఖర్చులను భరించడం కష్టంగా మారింది. అయినప్పటికీ పీహెచ్‌డీ పూర్తి చేసి ప్రొఫెసర్ కావాలనే లక్ష్యంతో ముందుకు సాగారు.

2022లో ఎన్ఎఫ్ఎస్‌సీ పథకం కింద సహాయం అందడం ప్రారంభమైనప్పటి నుంచి ఆయన పరిస్థితుల్లో మార్పు వచ్చింది. ఫెలోషిప్‌తోపాటు పరిశోధన అనుబంధ ఖర్చులకు అందిన సాయం ఆర్థిక ఒత్తిడిని తగ్గించింది. చదువు మధ్యలో నిలిచిపోయే పరిస్థితిని అధిగమించి పరిశోధనపై దృష్టి సారించేందుకు తోడ్పడింది.

పీహెచ్‌డీ కొనసాగిస్తూనే కుటుంబ అవసరాలకు కూడా కొంత అండగా నిలవగలుగుతున్నారు. ఈ సహాయం ఆర్థిక స్థిరత్వంతోపాటు ఉన్నత విద్యను కొనసాగించగలననే ఆత్మవిశ్వాసాన్ని పెంచింది.

ప్రస్తుతం ప్రొఫెసర్ కావాలనే ఆశయంతో అర్జున్ కుమార్ పరిశోధన కొనసాగిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న విద్యార్థులకు నిరంతర విద్యా సహాయం అందించడం ఉన్నత విద్య, పరిశోధన అవకాశాలను విస్తరించడంలో ఎంత అవసరమో ఆయన అనుభవం తెలియజేస్తోంది.

# ఢిల్లీలో ఆర్మీ కమాండర్ల సదస్సు ప్రారంభం భద్రతా సవాళ్లు, సైన్యం సన్నద్ధతపై చర్చలు

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

భారత సైన్యం అత్యున్నత స్థాయిలో ఏటా రెండుసార్లు నిర్వహించే ఆర్మీ కమాండర్ల సదస్సు బుధవారం న్యూఢిల్లీలో ప్రారంభమైంది. సైన్యాధిపతి అధ్యక్షతన అక్టోబర్ 23 వరకు జరిగే ఈ సదస్సులో సైనిక ఉన్నతాధికారులు పాల్గొంటున్నారు. మారుతున్న భద్రతా పరిస్థితులు, కార్యాచరణ సన్నద్ధత, సామర్థ్యాల అభివృద్ధి, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సైన్యం పరివర్తనపై చర్చించనున్నారు.

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సదస్సును ఉద్దేశించి ప్రసంగించనున్నారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, నౌకాదళాధిపతి, కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి సమకాలీన భద్రతా అంశాలపై ప్రసంగించనున్నారు.

సదస్సులో భాగంగా రాజ్‌నాథ్ సింగ్ 'భూ యుద్ధ సిద్ధాంతం' (ల్యాండ్ వార్‌ఫేర్ డాక్ట్రిన్)ను విడుదల చేయనున్నారు. మారుతున్న యుద్ధ స్వరూపం, భవిష్యత్తు సంఘర్షణల సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత సైన్యాన్ని సిద్ధం చేసే సమగ్ర మార్గదర్శక చట్రాన్ని ఇది అందించనుంది.

ఐక్యరాజ్యసమితి వార్షిక జర్నల్‌ను కూడా రక్షణ మంత్రి ఆవిష్కరించనున్నారు. ఐరాస శాంతి పరిరక్షకులుగా విశిష్ట సేవలందించిన భారత సైనికులను సత్కరించనున్నారు. అంతర్జాతీయ శాంతి, భద్రతకు వారు అందించిన సేవలకు గుర్తింపుగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.

పర్యావరణ పరిరక్షణ, వనరుల సమర్థ నిర్వహణలో ప్రతిభ కనబరిచిన సైనిక కేంద్రాలకు 'గ్రీన్ మిలిటరీ స్టేషన్స్' పురస్కారాలను, విమానయాన భద్రతను ప్రోత్సహించినందుకు 'ఏవియేషన్ ఫ్లైట్ సేఫ్టీ' అవార్డులను సైన్యాధిపతి ప్రదానం చేయనున్నారు. సాంకేతిక సామర్థ్యంతో భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనే సైన్యాన్ని తీర్చిదిద్దేందుకు అవసరమైన విధాన దిశలను సదస్సులో నిర్ణయించనున్నారు.

# పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం: సీఎం రేవంత్ రెడ్డి

## పోలీసు శాఖలో మరో 5 వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు.. 2028 నాటికి అన్ని ఖాళీలు భర్తీ

**-పోలీసు అమరవీరుల పరిహారం భారీగా పెంపు.. హోంగార్డుల ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలకు పెంపునకు ఆదేశాలు**

**-మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం.. డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం**





హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అమరుల కుటుంబాలు ఒంటరివి కావని, ప్రభుత్వం, పోలీసు శాఖ, తెలంగాణ సమాజం వారికి అండగా నిలుస్తాయని భరోసా ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతిభద్రతల పరిరక్షణ అత్యంత ముఖ్యమని పేర్కొంటూ పోలీసు శాఖను బలోపేతం చేయడంతో పాటు సిబ్బంది సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ రక్షణ కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీసుల సేవలను కొనియాడారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన దేవ్ సింగ్, ప్రమోద్ కుమార్, గాజుల సౌమ్య వంటి పోలీసుల త్యాగాలను మరువలేమని అన్నారు.

**2028 నాటికి పోలీసు శాఖలో ఖాళీల భర్తీ**

రాష్ట్రంలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేసేందుకు పోలీసు శాఖలో నియామకాలకు చర్యలు తీసుకుంటున్నామని సీఎం తెలిపారు. మరో 5 వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టామని, 2028 నాటికి పోలీసు శాఖలోని అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని వెల్లడించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 112 మంది డీఎస్పీలను నియమించామని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించడం ద్వారా వారికి ఉపాధి కల్పించడంతో పాటు ఆత్మగౌరవాన్ని పెంపొందించామని తెలిపారు. పోలీసు శాఖలోని అన్ని స్థాయిల్లో సిబ్బంది కొరతను అధిగమించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

**అమరుల కుటుంబాలకు భారీగా పరిహారం పెంపు**

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు అందించే ఎక్స్‌గ్రేషియాను తమ ప్రభుత్వం గణనీయంగా పెంచిందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదని, అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అందించే గౌరవమని స్పష్టం చేశారు.

గతంలో వివిధ హోదాల్లో పనిచేసే పోలీసు సిబ్బందికి అందించే పరిహారాన్ని పెంచిన వివరాలను ముఖ్యమంత్రి వెల్లడించారు.

- కానిస్టేబుళ్లు:లిలి రూ.40 లక్షల నుంచి రూ.1 కోటికి పెంపు.
- హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలు:లి రూ.45 లక్షల నుంచి రూ.1 కోటికి పెంపు.
- ఎస్ఐలు:లి రూ.45 లక్షల నుంచి రూ.1.25 కోట్లకు పెంపు.
- ఇన్‌స్పెక్టర్లు:లి రూ.50 లక్షల నుంచి రూ.1.25 కోట్లకు పెంపు.
- డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారులు:లి రూ.50 లక్షల నుంచి రూ.1.50 కోట్లకు పెంపు.
- ఎస్పీ, ఐపీఎస్ అధికారులు:లి రూ.1 కోటి నుంచి రూ.2 కోట్లకు పెంపు.

హోంగార్డుల సంక్షేమానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని సీఎం తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయే హోంగార్డుల కుటుంబాలకు ప్రస్తుతం అందిస్తున్న రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచాలని డీజీపీని ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు.

**పోలీసుల పిల్లలకు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్**

పోలీసు కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించామని ముఖ్యమంత్రి తెలిపారు. హోంగార్డు నుంచి డీజీపీ స్థాయి వరకు పోలీసు సిబ్బంది పిల్లలకు ఈ పాఠశాలలో చదువుకునే అవకాశం కల్పించామని చెప్పారు. పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో నిమగ్నమైన సమయంలో వారి కుటుంబాల సంక్షేమం, పిల్లల విద్యకు భరోసా కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

**ఆధునిక సాంకేతికతతో పోలీసు శాఖ బలోపేతం**

కాలంతో పాటు నేరాల స్వభావం మారుతోందని, కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు పోలీసు శాఖను ఆధునీకరించాలని నిర్ణయించినట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. నేరాల నియంత్రణ, దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అయితే సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందినా పోలీసుల్లో మానవీయ దృక్పథం తగ్గకూడదని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను సానుభూతితో అర్థం చేసుకుని, బాధితులకు న్యాయం అందించడంలో పోలీసులు కీలక పాత్ర పోషించాలని అన్నారు.

**డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం**

యువత మాదకద్రవ్యాల బారిన పడటం అత్యంత ప్రమాదకరమని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయి వ్యాప్తిని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ఈగల్ ఫోర్స్ చేస్తున్న కృషిని, డీజీపీ పనితీరును అభినందించారు.

కల్తీ ఆహారంపై కఠిన చర్యలు తీసుకునేందుకు టీజీ సేఫ్ వ్యవస్థను తీసుకొచ్చామని తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే కార్యకలాపాలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

**మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం**



మహిళల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు షీ టీమ్స్ సేవలను కొనసాగిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళలకు అండగా నిలిచే సామాజిక బాధ్యతను పెంచేందుకు ఈ ఏడాది మార్చిలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు.

మహిళలు, చిన్నారులు అత్యవసర పరిస్థితుల్లో ఉన్నప్పుడు తక్షణ రక్షణ అందించేందుకు ఏప్రిల్‌లో 'స్పందన -- తక్షణ రక్షణ బృందాల'ను ప్రారంభించినట్లు వెల్లడించారు. మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల్లో పోలీసులు మరింత సున్నితంగా వ్యవహరించాలని, బాధితులకు న్యాయం అందించడంలో జాప్యం జరగకూడదని ఆదేశించారు.

మహిళల భద్రత కేవలం పోలీసు శాఖ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు.

మీ బాధలో ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది

పోలీసు అమరవీరుల కుటుంబాలను ఉద్దేశించి ముఖ్యమంత్రి భావోద్వేగంగా మాట్లాడారు. కోల్పోయిన వ్యక్తిని ఎవరూ తిరిగి తీసుకురాలేరని, కుటుంబాల్లో ఏర్పడిన లోటును ఎవరూ పూర్తిగా భర్తీ చేయలేరని అన్నారు. అయినప్పటికీ, అమరవీరుల కుటుంబాలు తమ బాధలో ఒంటరిగా లేవని భరోసా ఇచ్చారు.

తెలంగాణ ప్రభుత్వం, పోలీసు శాఖ, సమాజం వారికి అండగా ఉంటాయని స్పష్టం చేశారు. పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణే వారి బలమని, నిజాయితీయే వారి గౌరవమని, ప్రజలకు అందించే భరోసాయే వారికి లభించే గొప్ప గుర్తింపని పేర్కొన్నారు. ప్రజల భద్రతకు పోలీసులు అండగా నిలవాలని, వారి సంక్షేమానికి, కుటుంబాల భవిష్యత్తుకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అమరవీరుల త్యాగాలను గౌరవిస్తూ, వారి ఆశయాలను కొనసాగించాలని, శాంతియుతమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన తెలంగాణ నిర్మాణానికి సమష్టిగా కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# గుంటూరు మున్సిపల్ ఎన్నికలు ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి కమిషనర్ కె. మయూర్ అశోక్



గుంటూరు, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

నగరపాలక సంస్థ పరిధిలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులందరూ ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని నగర కమిషనర్, అదనపు ఎన్నికల ప్రాధికార సంస్థ అధికారి కె. మయూర్ అశోక్ స్పష్టం చేశారు.బుధవారం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ఆధారంగా, ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఉద్యోగుల ప్రవర్తనా నియమావళిపై ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఓటు హక్కు కలిగిన ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చని, అయితే ఎవరికి ఓటు వేశారనే విషయాన్ని గోప్యంగా ఉంచాలని సూచించారు. ఎన్నికల విధులను ఎలాంటి పక్షపాతం లేకుండా బాధ్యతాయుతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారాలు, రాజకీయ సభలు, నిరసనలు, ర్యాలీలలో పాల్గొనరాదని హెచ్చరించారు. తమ అధికారిక హోదాను ఏ రాజకీయ పార్టీకి లేదా అభ్యర్థికి అనుకూలంగా ఉపయోగించకూడదని తెలిపారు. అలాగే, వాహనాలు, నివాస గృహాలు, వ్యక్తిగత దుస్తులపై రాజకీయ పార్టీల గుర్తులు లేదా రంగులను ప్రదర్శించరాదని, ఏ అభ్యర్థికీ ఎన్నికల, పోలింగ్ లేదా ఓట్ల లెక్కింపు ఏజెంట్లుగావ్యవహరించకూడదని పేర్కొన్నారు.ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే ఉద్యోగులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే రూ.500 వరకు జరిమానా విధించే అవకాశం ఉందని, అభ్యర్థికి ఎన్నికల ఏజెంట్‌గా వ్యవహరిస్తే మూడు నెలల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించవచ్చని తెలిపారు.

అదేవిధంగా, పోలింగ్ కేంద్రాలను స్వాధీనం చేసుకోవడం, ఓటర్లను బెదిరించడం వంటి తీవ్రమైన ఎన్నికల నేరాలకు పాల్పడితే సంబంధిత చట్టాల ప్రకారం మూడు నుంచి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ ప్రవర్తనా నియమాల ప్రకారం విధులను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించే ఉద్యోగులకు ప్రభుత్వం, ఎన్నికల ప్రాధికార సంస్థ తరఫున పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా విజయవంతం కావడానికి ప్రభుత్వ ఉద్యోగులందరూ ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించి సహకరించాలని నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ కోరారు.

## యువ కళాకారుల ప్రతిభకు విస్తృత అవకాశాలు కల్పించాలి

## లలిత కళా అకాడమీ అవార్డుల ప్రదానంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము




**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**
యువ, వర్ధమాన కళాకారులు తమ ప్రతిభను అభివృద్ధి చేసుకునేందుకు, నూతన మాధ్యమాల్లో ప్రయోగాలు చేసేందుకు విస్తృత అవకాశాలు కల్పించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో 65వ జాతీయ కళా ప్రదర్శనకు ఎంపికైన కళాకారులకు లలిత కళా అకాడమీ అవార్డులను ప్రదానం చేశారు. మూడో ప్రింట్ బియన్నాలే ఇండియా-- 2026 గ్రాండ్ ప్రైజ్ విజేతలను, ప్రత్యేక ప్రశంసలు పొందిన కళాకారులను కూడా సత్కరించారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. ఈ పురస్కార ప్రదానోత్సవం భారతీయ కళా వారసత్వం, సాంస్కృతిక వైవిధ్యం,సమకాలీనసృజనాత్మకతకువేడుకగానిలుస్తోందన్నారు. కళ అనేది చిత్రాలు, శిల్పాలు, ఇతర మాధ్యమాల్లో రూపొందించిన కృతులకే పరిమితం కాదని, మన సంస్కృతికి ప్రతిబింబమని పేర్కొన్నారు. గత జ్ఞాపకాలు, వర్తమాన అనుభవాలు, భవిష్యత్తు ఆకాంక్షలను కళ ఆవిష్కరిస్తుందని తెలిపారు. సమాజాన్ని, మన కాలాన్ని కొత్త దృక్కోణంలో అర్థం చేసుకునేందుకు కళ దోహదపడుతుందన్నారు.

మారుమూల ప్రాంతాల్లోని సంప్రదాయ కళాకారులకు నూతన సాంకేతికతలు, సమకాలీన కళా పద్ధతుల్లో శిక్షణ అందించాలని సూచించారు. తద్వారా వారు విస్తృత వేదికలపై తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడంతోపాటు పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందన్నారు.

కళాకారులకు సృజనాత్మక అవకాశాలతోపాటు ఆర్థిక సహాయం,విస్తృతమార్కెట్‌సదుపాయం,కళా సేకరణదారులతో పరిచయాలు అవసరమని రాష్ట్రపతి పేర్కొన్నారు. కళాఖండాల విక్రయాలను ప్రోత్సహించేందుకు లలిత కళా అకాడమీ, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ చేస్తున్న కృషిని అభినందించారు.

కళ గ్యాలరీలకే పరిమితం కాకుండా పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, బహిరంగ ప్రదేశాలు, సమాజంలోని విస్తృత వర్గాలకు చేరాలని ఆకాంక్షించారు. యువ కళాకారుల సృజనాత్మక సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సంబంధిత వర్గాలన్నీ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఆకట్టుకున్న నాట్యభారతి కూచిపూడి నృత్య ప్రదర్శనలు






**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**
దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ నరసింహ కూచిపూడి నాట్యభారతి ఆధ్వర్యంలో నిర్వహించిన సంప్రదాయ నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులనుఅలరించాయి.కళాకారులు 'శ్రీనృసింహ' కూచిపూడి రూపకంతోపాటు శ్లోకాలు, వివిధ నాట్యాంశాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో వాణిలక్ష్మి గణపతి, మహాగణపతిం, నటేశ కౌత్వం, జయము జయము, ఎంత మాత్రమున, జయ జనార్ధన, గజనాయకాయ (బ్రహ్మాంజలి), నృత్యతి తదితర అంశాల్లో విద్యార్థులు తమ నాట్య ప్రతిభను చాటారు. 'ప్రహ్లాద పట్టాభిషేకం' (కొలువైతివరంగసాయి), తిల్లాన ప్రదర్శనలతోపాటు 'మహిషాసుర మర్దిని' నృత్యనాటిక ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమానికి జొన్నాడ, సిద్ధప్ప, బాబులాల్, లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నృత్య ప్రదర్శనల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. అనంతరం కళాకారులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు.

## ఘనంగా సిందూర్ ఖేలా వేడుకలు బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సందడి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20**
: బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ (బీసీఏ) హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 53వ సార్వజనిన్ దుర్గాపూజ ఉత్సవాల్లో భాగంగా విజయదశమి సందర్భంగా సిందూర్ ఖేలా వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. బెంగాలీ మహిళలతోపాటు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

సంప్రదాయ దుస్తుల్లో హాజరైన మహిళలు అమ్మవారికి సింధూరం, తమలపాకులు, మిఠాయిలు సమర్పించారు. అనంతరం ఒకరికొకరు సింధూరం పూసుకుంటూ, మిఠాయిలు పంచుకుంటూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని ఆకాంక్షించారు. మహిళల ఆనందోత్సాహాలు, ఆత్మీయ పలకరింపులతో వేడుకల ప్రాంగణం



సందడిగా మారింది. బీసీఏ అధ్యక్షుడు సంజయ్ పాన్ మాట్లాడుతూ, వేడుకల్లో పాల్గొనే మహిళా భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బీసీఏ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ, పీఆర్వో డాక్టర్ త్రిషీతా ముఖర్జీ మాట్లాడుతూ, ఆరు రోజుల దుర్గాపూజ ఉత్సవాల్లో సిందూర్ ఖేలా ప్రత్యేకమైన, భావోద్వేగాలతో కూడిన సంప్రదాయమని పేర్కొన్నారు. బెంగాలీ సంస్కృతి గొప్పతనానికి ఈ వేడుక ప్రతీకగా నిలుస్తుందన్నారు. అమ్మవారు తన దివ్యధామానికి తిరిగి వెళ్తున్నారనే బాధ ఉన్నప్పటికీ, వచ్చే ఏడాది మళ్లీ వస్తారనే విశ్వాసంతో వీడ్కోలు పలుకుతామని తెలిపారు.

బీసీఏ సీనియర్ సభ్యుడు రంజిత్ పాల్ మాట్లాడుతూ, సుదీర్ఘకాలంగా దుర్గాపూజ ఉత్సవాలను నిర్వహిస్తున్న సంస్థల్లో బీసీఏ ఒకటని చెప్పారు. తమ పండల్‌కు వచ్చే మహిళలు, భక్తులకు అమ్మవారి దర్శనంతోపాటు సిందూర్ ఖేలా సంప్రదాయంలో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నామని వివరించారు.

## మైసూరు దసరా ఉత్సవాల్లో పాల్గొన్న సీఎం ఎ. రేవంత్ రెడ్డి

**మైసూరు, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**
కర్ణాటక రాష్ట్రంలో అత్యంత వైభవంగా నిర్వహించే మైసూరు దసరా ఉత్సవాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. కర్ణాటక రాష్ట్ర పండుగగా ప్రసిద్ధి చెందిన ఈ ఉత్సవాల్లో భాగంగా మైసూరు రాజభవనం ఎదుట నిర్వహించిన జంబూ సవారిని ఆయన వీక్షించారు. కర్ణాటక ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు ఈ వేడుకలకు హాజరైన రేవంత్ రెడ్డి, దేశ, విదేశాలకు చెందిన పలువురు ప్రముఖులతో కలిసి ఉత్సవాలను తిలకించారు. మైసూరు దసరా ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచే జంబూ సవారిలో అందంగా అలంకరించిన ఏనుగుపై బంగారు అంబారీలో కొలువుదీరిన చాముండేశ్వరి అమ్మవారి ఉత్సవమూర్తిని ముఖ్యమంత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా సాగిన ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కన్నడ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా జానపద కళాకారులు, సంగీత బృందాలు, నృత్య బృందాలు, వివిధ సాంస్కృతిక బృందాలు ఊరేగింపులో పాల్గొన్నాయి. కళాకారుల ప్రదర్శనలు, సంప్రదాయ వేషధారణలు, ఉత్సవ వైభవం మైసూరు దసరా ప్రత్యేకతను



చాటిచెప్పాయి. జంబూ సవారికి హాజరయ్యే ముందు సీఎం రేవంత్ రెడ్డి మైసూరు ప్రజల ఆరాధ్య దైవమైన చాముండేశ్వరి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్ణాటక నాడ హబ్బగా పేరొందిన మైసూరు దసరా ఉత్సవాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి భావం, కళలు, చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తాయి. ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే ఈ వేడుకలు దేశవ్యాప్తంగా ప్రజలను ఆకర్షిస్తుండగా, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖుల హాజరుతో ఉత్సవాలకు మరింత ప్రాధాన్యం చేకూరింది.

## అలరించిన 'సంకీర్తన స్వర సమ్మేళనం'

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:**
మీనాక్షి గ్రూప్ ఆబాలగోపాలం ఆధ్వర్యంలో 'సంకీర్తన స్వర సమ్మేళనం చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ కళా సుబ్బారావు కళావేదికలో నిర్వహించారు.కార్యక్రమంలో అమృత మహాభాష్యం మ్యూజిక్ అకాడమీ (అమ్మ), ఆబాలగోపాలం గాయనీ, గాయకులు పాల్గొని సంకీర్తనలు ఆలపించారు. గాయని, సంగీత దర్శకురాలు అమృత మహాభాష్యంతో పాటు బాల, యువ కళాకారులు గాన ప్రదర్శనలు ఇచ్చారు. వేద ప్రణవ్, వేద కార్తికేయ, అన్న జేష్ణ, నిత్య శ్రీహిత, పి. కార్తికేయ అభిరామ్, విశాల్ ఆర్యన్ బూరెల,







సాన్వి, వైష్ణవి ప్రార్థన, గాయత్రి, వైష్ణవి, లహరి, శ్రీనిధి, సారన్యక్షిత, ఎ.వి. అశ్మిత రెడ్డి, ఎన్. జైత్ర, వి.మనస్విని పాల్గొన్నారు. కీబోర్డ కె. రాజేశ్వరరావు, తబలాపై సూర జగన్దత్తు రెడ్డి వాద్య సహకారం అందించారు. జి. శ్రీనివాస్ కుమార్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. మీనాక్షి గ్రూప్ ఆబాలగోపాలం వ్యవస్థాపకురాలు తనికెళ్ల సూర్య మీనాక్షి



సమన్వయం చేశారు.

## మీరాబాయి భక్తి గీతాలకు ప్రత్యేక ఉత్సవం.. చిత్తోర్‌గఢ్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు



**చిత్తోర్‌గఢ్, అక్టోబర్ 22:**
భక్తి సాహిత్యం, సంగీతం, కవిత్వం ద్వారా భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని పరిచయం చేసే లక్ష్యంతో అక్టోబర్ 25, 26 తేదీల్లో మీరా మహోత్సవం నిర్వహించనున్నారు. రాజస్థాన్ చరిత్ర, సంత్ మీరాబాయి భక్తి సంప్రదాయాలకు ఈ కార్యక్రమం ప్రాధాన్యం ఇవ్వనుంది.

మీరాబాయి రచించిన భక్తి గీతాలు భారతీయ భక్తి సాహిత్యంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయి. ఆమె కవిత్వంలో భక్తి, ఆత్మీయత, ఆధ్యాత్మిక అనుభూతి ప్రధానంగా కనిపిస్తాయి. ఈ రచనలు సంగీత రూపంలో నేటికీ అనేక



ప్రాంతాల్లో ఆలపించబడుతున్నాయి.

సంగీత కచేరీలు, కవితా కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా మీరాబాయి వారసత్వాన్ని కొత్త తరాలకు పరిచయం చేయవచ్చు. భక్తి సాహిత్యాన్ని పరిరక్షించడం భారతీయ భాషలు, సంగీత సంప్రదాయాల అభివృద్ధికి తోడ్పడుతుంది.

## చుక్కా రామయ్య డాక్యుమెంటరీ డాక్యుమెంటరీ ని ప్రారంభించిన కేవి రమణ చారి



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ అక్టోబర్ 22:**
టి.వి. చక్రండాక్యుమెంటరీలనిర్మాణంలోపేరుప్రఖ్యాతి గాంచిన "కిన్నెర చరిత్ర" ప్రముఖ విద్యావేత్త, ఐ.ఐ.టి. విద్యార్థుల శిక్షణా నిపుణులు, 102



సంవత్సరాల వయోవృద్ధులు చుక్కా రామయ్య డాక్యుమెంటరీ చిత్ర నిర్మాణాన్ని ప్రభుత్వ విశ్రాంత సలహాదారు, రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ కె.వి. రమణగారు ప్రారంభోత్సవంచేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రామయ్య విశిష్ట గుణాలను, విద్యార్థులకు అందించిన కృషిని వివరించారు. ఐఐటి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంలో రామయ్య చూపిన ప్రతిభను కొనియాడారు. రామయ్య పిలువబడే బోధనా రాముడు అనే పేరుకు తగ్గట్లుగా స్వయంకృషి, వ్యక్తిత్వ వికాసము, పట్టుదలతో ఉన్నతంగా ఎదగటం చుక్కా రామయ్య ప్రస్థానం చెబుతుందని ప్రశంసించారు. కిన్నెర చరిత్ర చలన చిత్రంమద్దాళిరఘురాంనిర్మిస్తున్న ఈ డాక్యుమెంటరీ చిత్రానికి ఆర్.డి.ఎం. సత్యనారాయణ నిర్మాణ సహకారం, విజయకుమార్ కెమెరా, ఎడిటింగ్, పి.వి.చలం దర్శకత్వం వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రారంభ చిత్రీకరణ కార్యక్రమానికి కిన్నెర సభ్యులు విజయకుమార్,వెంకట్రావు,సుబ్బారావు,రాధాకృష్ణల తో పాటు రామయ్యగారి చిన్న కుమారుడు ఆచార్య చుక్కా పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి అంతర్జాతీయ వేదిక.. గ్లోబల్ సమ్మిట్‌లో కళా వైభవం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ అక్టోబర్ 22:**
తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అక్టోబర్ 24న హైదరాబాద్‌లో, అక్టోబర్ 29న న్యూఢిల్లీలో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ సన్నాహాల్లో భాగంగా రాష్ట్ర కళలు, సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు.

తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన బతుకమ్మ, బోనాలు, పేరిని నృత్యం, ఒగ్గు కథ,




చిందు యక్షగానం, చెరియాల్ చిత్రకళ వంటి సంప్రదాయాలు రాష్ట్ర సాంస్కృతిక సంపదలో



ముఖ్యమైనవి. వీటిని దేశవిదేశాల ప్రతినిధులకు పరిచయం చేయడం ద్వారా పర్యాటక రంగానికి, స్థానిక కళాకారులకు అవకాశాలు పెరిగేఅవకాశం ఉంది.

సాంప్రదాయ కళలకు ఆధునిక వేదికలు కల్పించడం, కళాకారులకు ప్రోత్సాహం అందించడం, యువతలో వారసత్వంపై అవగాహన పెంపొందించడం వంటి చర్యలు తెలంగాణ సంస్కృతి పరిరక్షణకు దోహదపడతాయి.







Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136